



# విజయభాను







విశాఖపట్నం, మంగళవారం 10-12-2019 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 79 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## కర్నాటకలో
# వికసించిన కమలం

- బిజెపికి 12, కాంగ్రెస్‌కు 2, స్వతంత్ర అభ్యర్థికి 1 స్థానం
- కర్నాటకలో కాంగ్రెస్ కనుమరుగు - ప్రధాని మోదీ



హజారీబాగ్ (జార్ఖండ్) : కర్ణాటక ప్రజా తీర్పును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వాగతించారు. జార్ఖండ్ శాసన సభ ఎన్నికల సందర్భంగా హజారీబాగ్‌లో బీజేపీ ఎన్నికల ప్రచార సభలో సోమవారం ఆయన మాట్లాడుతూ కర్ణాటక ప్రజలు కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పారన్నారు. కర్ణాటకలోని 15 శాసన సభ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల ఫలితాలు సోమవారం వెలువడ్డాయి. 12 స్థానాల్లో బీజేపీ విజయ ఢంకా మోగించింది. రెండింటిలో కాంగ్రెస్ విజయం సాధించగా, ఓ స్వతంత్ర అభ్యర్థి గెలిచారు. ఈ నేపథ్యంలో మోదీ మాట్లాడుతూ కాంగ్రెస్-జేడీఎస్ కూటమికి ఎదురైన పరాభవాన్ని ప్రస్తావించారు. కర్ణాటక ఉప ఎన్నికల ఫలితాల తర్వాత, నేడు, ప్రజా తీర్పును అవమానించినవారికి ప్రజాస్వామిక పద్ధతిలో ఓటర్ల నుంచి సమాధానం దొరికింది అని మోదీ అన్నారు. రాష్ట్రం లో బీజేపీ అధికారంలో ఉండాలా? వద్దా? అనే పరిస్థితి ఉందని, కాంగ్రెస్‌ను ప్రజలు శిక్షించారని చెప్పారు. ఇది భారత దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఓ సందేశమని చెప్పారు. ప్రజా తీర్పునకు వ్యతిరేకంగా ఎవరు నడుచుకున్నా, ప్రజలను అవమానిస్తున్నట్లేనని, అలాంటివారికి ప్రజలు అంతిమంగా బుద్ధి చెబుతారని అన్నారు.

## సబ్సిడీ ధరలపై ఉల్లి అందిస్తున్నాం

**మార్కెటింగ్ శాఖ మంత్రి మోపిదేవి వెంకటరమణ**



అమరావతి: దేశంలో ఎక్కడా లేని విధంగా సబ్సిడీపై ఉల్లిని అందిస్తున్నామని, ప్రజలు ఇబ్బందులు పడకూడదని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని మార్కెటింగ్ శాఖ మంత్రి మోపిదేవి వెంకటరమణ అన్నారు. సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రైతు బజార్లలో ఉల్లి ధర రూ, 45 ఉండగా, ఏపీ రాష్ట్ర ప్రజలకు తరువాయి 2లో..

## ఉద్వేగభరితంగా అసెంబ్లీ సమావేశాలు
# హత్యాచారం చేస్తే..

- శిక్షించాలి
- ఉరితీయాలి
- కాల్చి చంపాలి

- ప్రజాప్రతినిధుల విభిన్న తీర్పులు
- మహిళలు, చిన్నారుల భద్రతపై బుధవారం శాసనభలో బిల్లు
- రెడ్‌హేండెడ్‌గా ఆధారాలు ఉంటే 21 రోజుల్లో శిక్ష
- స్మార్ట్‌ఫోన్లు, పోర్నోగ్రఫీలను కట్టడిచేయాలి
- తెలంగాణ పోలీసులకు హ్యాట్సాఫ్
- సీఎం వైఎస్ జగన్



అమరావతి : మహిళలు, చిన్నపిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడిన కేసుల్లో నిందితులకు సత్వరమే శిక్ష పడేలా చట్టాల్లో మార్పు తీసుకు రావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మహిళా భద్రతపై స్వల్పకాలిక చర్చలో భాగంగా ముఖ్యమంత్రి సోమవారం అసెంబ్లీలో ఉద్వేగపూరితంగా ప్రసంగించారు. రాష్ట్రం లో చిన్నపిల్లలపై జరుగుతున్న సంఘటనలతో పాటు హైదరాబాద్‌లో జరిగిన దిశ ఉదంతం తన మనసును ఎంతో కలిచి వేసిందని, తనకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, ఓ తండ్రిగా ఆ బాధను తాను అర్థం చేసుకోగలనని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చట్టాలు అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఆడపిల్ల, తల్లి, చెల్లి సురక్షితంగా ఉండాలన్న ముఖ్యమంత్రి తరువాయి 2లో..

## మహిళా రక్షణే ప్రభుత్వ ధ్యేయం

**హోంమంత్రి మేకతోటి సుచరిత**



అమరావతి: మహిళల రక్షణ, భద్రతకు ఏపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుందని హోంమంత్రి మేకతోటి సుచరిత్ర తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో మొదటి రోజు మహిళా భద్రతపై చర్చ జరిగింది. మహిళల రక్షణ, సంక్షేమానికి ప్రభుత్వం చేపట్టిన చర్యల గురించి ఆమె శాసనసభలో వివరించారు. మహిళలు, తరువాయి 2లో..

## ఎన్‌కౌంటరే గుణపాఠం

**ఎమ్మెల్యే రోజా**



అమరావతి: అభం, శుభం తెలియని ఆడపిల్లలపై అత్యాచారం చేస్తే మానవహక్కుల సంఘం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు ఎమ్మెల్యే రోజా. దిశను అత్యాచారం చేసి, సజీవ దహనం చేస్తే మానవ హక్కులు లేవా అన్నారు. అంత కఠినమైన నేరస్థుల్ని ఎన్‌కౌంటర్ చేస్తే ఎందుకు తల్లడిల్లిపోతున్నారో చెప్పాలన్నారు. తరువాయి 2లో..

## విశ్వసుందరిగా జోజిబిని టుంజీ




అట్లాంటా: ఈ ఏడాది విశ్వసుందరిగా దక్షిణాఫ్రికాకు చెందిన జోజిబిని టుంజీ నిలిచారు. అమెరికాలోని జార్జియా రాజధాని అట్లాంటాలో ఆదివారం రాత్రి జరిగిన తుది పోటీల్లో టుంజీని విజేతగా ప్రకటించారు. గతేడాది విశ్వసుందరి కాట్రియోనా గ్రే. . జోజిబిని టుంబీకు కిరీటం అలంకరించారు.

మొత్తం 90 మంది ఈ పోటీలో పాల్గొననగా. . కిరీటం టుంజీని వరించింది. మిస్ యూనివర్స్ మెక్సికో సోఫియా ఆరాగన్, మిస్ యూనివర్స్ ప్యూర్టోరికా మాడిసన్ అండెర్సన్ రన్నరన్లుగా నిలిచారు. విజేతగా ప్రకటించడానికి ముందు టుంజీ తరువాయి 2లో..

# రామాయపట్నం పోర్టు నిర్మాణాన్ని వెంటనే చేపట్టండి

**రాజ్యసభ జీరో అవర్‌లో ప్రభుత్వానికి విజయసాయి రెడ్డి విజ్ఞప్తి**



న్యూఢిల్లీ : రామాయపట్నంలో భారీ పోర్టు నిర్మాణం పనులను సత్వరమే ప్రారంభించాలని వైఎస్సార్ సీపీ సభ్యులు వి. విజయసాయి రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం రాజ్యసభ జీరో అవర్‌లో ఆయన ఈ అంశాన్ని లేవనెత్తారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం దుగరాజపట్నంలో మేజర్ పోర్టు నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఆర్థిక సహాయం అందించాలి. అయితే దుగరాజపట్నంలో పోర్టు నిర్మాణం లాభదాయకం కాదని తేలిన తర్వాత ప్రత్యామ్నాయంగా ప్రకాశం జిల్లా రామాయపట్నంలో నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపినట్లు విజయసాయి రెడ్డి చెప్పారు. రామాయపట్నం పోర్టు అంతర్జాతీయ నౌకా రవాణాకు అనువైనదిగా గుర్తింపు పొందినట్లు ఆయన తెలిపారు. బంగాళాఖాతం తీరం హద్దుగా ఉన్న దేశాలలో తరువాయి 2లో..

## నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం ఏర్పాటు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో మరో కొత్త ప్రభుత్వ శాఖ ఏర్పాటయింది. నైపుణాభివృద్ధి, శిక్షణ విభాగం పేరిట కొత్త పాలనా శాఖను ఏర్పాటు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. రాష్ట్రంలో ఏర్పాటైన పరిశ్రమల్లో స్థానిక యువతకు 75 శాతం రిజర్వేషన్లు, యువతకు నైపుణ్యాభివృద్ధి, శిక్షణ అంశాలను ఈ శాఖ పర్యవేక్షించనుంది. అలాగే గతంలో ఏర్పాటైన నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, ఆవిష్కరణల విభాగాన్ని కొత్త శాఖలో విలీనం చేస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. కొత్త శాఖ కోసం కార్యదర్శి, అదనపు కార్యదర్శి, ఇతర సిబ్బందిని కేటాయిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. దీంతో రాష్ట్రంలో 37వ శాఖగా నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ ఏర్పడింది.






# ఉల్లి రాజకీయాలొద్దు

- క్యూలైన్లలో సామాన్యుల పాట్లు వర్ణనాతీతం
- వినియోగదారుడు సాంబయ్య చనిపోయినా పట్టించుకోలేదు
- ఇంతటి నీచ రాజకీయాలు నా జీవితంలో చూడలేదు
- ప్రతిపక్ష నేత చంద్రబాబు



అమరావతి: ఉల్లి ధరల పెరుగుదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వీళ్ల ఇచ్చే కిలో ఉల్లి కోసం రోజంతా లైన్లో నిలబడాలా అని చంద్రబాబు ప్రశ్నించారు. అందులో సగం ఉల్లిపాయలు కుళ్లిపోయి ఉంటున్నాయన్నారు. గుడివాడలో ఉల్లిపాయల కోసం క్యూలో నిలబడి సాంబయ్య అనే వ్యక్తి చనిపోవడం బాధాకరమన్నారు. సాంబయ్య మృతిపై ప్రభుత్వం కనీసం స్పందించలేదని, ఉల్లి పంపిణీలో విఫలమయ్యారు, కనీసం సమీక్షలు లేవని చంద్రబాబు చెప్పారు.

ఇంతటి నీచ రాజకీయాలు తన జీవితంలో చూడలేదని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. అసెంబ్లీలో మాట్లాడేందుకు తమకు సమయం ఇవ్వడం లేదని, ఆరోపణలపై వివరణ ఇచ్చేందుకు తమకు సమయం ఇవ్వడం లేదని ఆరోపించారు. తరువాయి 2లో..



# ఆర్డీవో కార్యాలయంలో స్పందన కార్యక్రమానికి 3 అర్జీలు



పెద్దాపురం : ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్య క్రమానికి 3 అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో ఎస్.మల్లి బాబు తెలిపారు. వీటిలో పట్టాదారు పాసు పుస్తకం జారీ చేయమని ఒకటి, భూ ఆక్రమణలు తొలగించి తిరిగి తమ స్థలం ఇప్పించవలసి నదిగా రెండు అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో తెలిపారు.

# బకాయి వేతనాలు చెల్లించండి

- స్పందనలో గ్రీన్ అంబాసిడర్‌లు ఫిర్యాదు



దేవరాపల్లి : దేవరాపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న చెత్త సంపద కేంద్రం లో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్ లకు బకాయిపడ్డ వేతనాలు చెల్లించాలని సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన స్పందన లో ఫిర్యాదుచేశారు. చెత్త సంపద కేంద్రంలో గత ఎనిమిది నెలలుగా పని చేస్తున్న తమకు నేటికీ వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో వారు ఆందోళన చెందు తున్నారు. గ్రామంలో తడి, పొడి చెత్తను సేకరించి ఎరువులు తయారు చేస్తున్నామని తమను పట్టించుకునే వారు లేరని గ్రీన్ అంబాసిడర్ లు వాపోయారు ఇప్పటికైనా అధికారులు స్పందించి తమను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# సన్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



భీమునిపట్నం : స్థానిక సన్ స్కూల్ విద్యార్థులు ఈనెల ఎనిమిదిన ట్రెంప్ కప్ 2019 వారి ఆద్వర్యంలో కె.కె.ఆర్.గౌతం స్కూల్ లో నిర్వ హించిన బ్యాడ్మింటన్ డబుల్స్ పోటీల్లో మొదటి స్థానం ఎమ్.వెరోనికా (9వ తరగతి), బి.నవ్య (9వతరగతి)లు అలాగే బ్యాడ్మింటన్ సింగిల్స్ లో రెండవస్థానం ఎమ్.వెరోనికా (9వ తర గతి),అథ్లెటిక్స్ వంద మీటర్ల లో కె మహేంద్ర కు రెండవస్థానం, బాస్కెట్ బాల్ పోటిల్లో రెండవ స్థానం గెలుచుకున్నారు. వీరిని సన్‌స్కూల్ కరస్పాండెంట్ కె. శ్రీనివాస రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పూర్వవిద్యార్థుల అపూర్వ కలయిక

భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1993-96 బ్యాచ్ విద్యార్థులు అపూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమం నిర్వహించారు. కళాశాలకు దగ్గరలో ఉన్న తోటలలో ఈ కార్య క్రమం నిర్వహించారు. అప్పటి జ్ఞాపకాలను ఒకరికొకరు గుర్తు చేసుకున్నారు. ఒకరి కొకరు కుశల ప్రశ్నలు వేసుకొంటూ, జోక్స్ చెప్పుకుంటూ ఆనందంగా గడిపారు. ఎవరెవరూ ఏయే రంగాల్లో ఉన్నది చర్చించుకున్నారు. భీమిలి మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు జి.పెద్ద ఎర్రినాయుడు,జి.వి.నారాయణ తదితరులు 43 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేడు ప్రజలు మనిషి పైలా వర్ధంతి

## నాయకులు, కార్యకర్తలకు శ్రీనువాస్ పిలుపు



పరవాడ : పరవాడ పులిబిడ్డ, నియోజకవర్గ ప్రియతమ నేత, అలుపెరగని రాజకీయ దురం దరలు, చరితార్ధ విశిష్ట నాయకులు, ప్రజలు మనిషి, పరవాడ మాజీ శాసనసభ్యులైన కీ.శే. పైల అప్పలనాయుడు (నాయుడుబాబు)15 వ వర్ధంతి నేడు పరవాడ సంతబయలు ఏర్పాట్లు పూర్తిచేసామనీ పైల అప్పలనాయుడు తనయుడు వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైల శ్రీనువాసురావు తెలిపారు. పరవాడ సంతబయలుగల పైల అప్పల నాయుడు కాంస్య విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తామనీ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలపార్టీ ఇంచార్జి అన్నంరెడ్డి అజయ్‌రాజ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భగవాన్ జయరామ్ ముఖ్యఅతిథిలుగా విచ్చేస్తారనీ అయన అన్నారు. కావున మండలం లోని పార్టీ నాయకులు, పైల అప్పలనాయుడు అభిమానులు హాజరు కావాలని శ్రీనువాస్ కోరారు.

# వృద్ధాశ్రమంలో సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు




యానాం : స్థానిక వృద్ధాశ్రమంలో యానాం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అఖిలభారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా వృద్ధుల మధ్య కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ గిడ్ల చందర్రావు మాట్లాడుతూ ఒక జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీని ఆమె అధ్యక్షురాలిగా ఉండగా ఎంతో సమన్వయంతో పార్టీని ముందుకు తీసుకెళ్లి నడిపించారని ఆమె అధ్యక్షురాలిగా ఉండగా పది సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉండి విజయవంతంగా నడిపించారు అన్నారు .అలాంటి నాయకురాలు పుట్టిన రోజు జరుపుకోవడం ఎంతో ఆనంద నీయం అన్నారు.అనంతరం వృద్ధులకు, ఆనందం నిలయ బాలలకు స్వీట్స్, పండ్లును అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లాడి సత్తిబాబు, వృద్ధాశ్రమం కన్వీనర్ పెసల గంగయ్య ,మొల గజ్జల ఆనందరావు, రక్ష ఆంజనేయులు ఏం బాబురావు ,బడుగు బలరాం, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలపై దశలవారీగా ఆందోళన

దేవరాపల్లి : ఎన్నికల ముందు హామీల వర్షం కురిపించి కేంద్ర ప్రభుత్వం నేడు వాటిని అమలు చేయడంలో నరేంద్రమోడీ విఫలమయ్యారని ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి రాజన్నదొర అన్నారు. దేవరాపల్లి లో సోమవారం మండల సిపిఐ కార్యదర్శి వేమల కన్నబాబు అధ్యక్షతన అఖిల భారత యువజన సమాఖ్య ఏ ఐ వై ఎఫ్ మాడుగుల నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఎన్నికల హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ యువజన సమైక్య సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలపై పోరాడుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ రాజు, మండల సిఐటియు మండల అధ్యక్షులు రాజు ఏ ఐ వై ఎఫ్ ఐ నాయకులు చిరంజీవి, సాయి, నాగేష్, పవన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శంఖవరం మండలం బీజేపీ అధ్యక్షుడిగా పడాల నాగేశ్వరరావు



అన్నవరం : తూ.గో.జిల్లా శంఖవరం మండలం భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడిగా యువకుడు,ఉత్సాహ వంతుడు మరియు సీనియర్ పాత్రికేయుడైన పడాల. నాగేశ్వరరావు, (నాగు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అయితే పడాల.నాగు స్వగ్రామం శంఖవరం మండలం,మండపం గ్రామం అయినప్పటికీ ప్రత్తిపాడు నియోజకవర్గంలో సుదీర్ఘకాలంగా భారతీయ జనతా పార్టీలో సభ్యుడిగా ఉంటూ వివిధ పదవులలో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి పాటుపడుతూ వచ్చారు. యువకుడు నాగు చురుకుదనాన్ని ఆదిలోనే జిల్లా నాయకత్వం గుర్తించి పార్టీ బలోపేతానికి పని చేయాలని వివిధ పదవులను కూడా కట్టపెట్టడం జరిగింది. ఆ నేపథ్యంలోనే జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గా పని చేస్తూనే శంఖవరం మండలం బిజెపి ప్రధాన కార్యదర్శిగా కూడా ఆయన విధులు నిర్వహిస్తున్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసిన చిలుకూరి.రామ్ కుమార్ కీ నాగబాబు అనుంగ శిష్యుడుగా మెలుగుతూ. నియోజకవర్గం నాలుగు మండలాల్లో ఉన్న కార్యకర్తలను,పార్టీ శ్రేణులు అందరితోనూ సఖ్యతగా మెలగడం వల్లే ఆయన ఎంపిక సునాయాసం అయింది.ఈ ఎంపికతో భారతీయ జనతా పార్టీలో క్రమశిక్షణగా పనిచేసే ఏ ఒక్కరికైనా సముచిత స్థానం ఉంటుందన్న నమ్మకం కార్యకర్తల్లో బలపడింది.బిజెపి మండల పార్టీ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పడాల.నాగు కు జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎనిమిరెడ్డి. మాలకొండయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సింగిలిదేవి. సత్తిరాజు,పార్లమెంటరీ నాయకులు తోట సర్వారాయుడు, ప్రత్తిపాడు నియోజకవర్గ బిజెపి కోఆర్డినేటర్ చిలుకూరి.రామ్ కుమార్, గంటా.బాలుదొర, అద్దట్ల.వెంకన్నదొర తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన పడాల.నాగబాబు మాట్లాడుతూ పార్టీ నాయకత్వానికి తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి పని చేయడం తోపాటు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయం సాధించే వరకు కార్యకర్తలందరినీ కలుపుకుని ముందుకు సాగుతానని మీడియాకు నాగు వివరించారు.బీజేపీ మండల అధ్యక్ష నియామక పత్రాన్ని పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చ అధ్యక్షులు వేటుకూరి. సూర్యనారాయణరాజు, పైడా. భవానిప్రసాద్, చిలుకూరి.రామ్ కుమార్ చేతుల మీదుగా పడాల నాగుకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో అప్పికొండ. జోగిబాబు,కొండెంపూడి. సురేష్,గోలగాని.రాజ్ కుమార్, బాలిపల్లి. చక్రధర్, బొండాడ. సోమేష్,మకుర్తి. బాబ్జి, పడాల. నానాజీ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి :

# ఉద్వేగభతంగా అసెంబ్లీ సమావేశాలు

అఘాయిత్యాలకు పాల్పడిన వారికి మూడు వారాల్లో శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. వారంలో విచారణ, రెండో వారంలో ట్రయిల్, మూడో వారంలో శిక్ష పడేలా చట్టంలో మార్పులు తీసుకు వస్తామని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి సభలో మాట్లాడుతూ మేం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అయింది. రాష్ట్రంలో చిన్నపిల్లలపై జరుగుతున్న సంఘటనలు నన్ను కలిచివేశాయి. దీన్ని మార్చాలనే తాపత్రయమే ఈ రోజు చట్టసభలో ఏం చేస్తే... మార్పులు తీసుకు రాగలుగుతామని ఆలోచనతోనే ఇక్కడ మాట్లాడుతున్నాను. హైదరాబాద్‌లో దిశ ఉదంతం తీసుకుంటే ఇది నిజంగా సమాజం అంతా సిగ్గుతో తలవంచుకోవాల్సిన ఘటన. ఆ వైద్యురాలు టోల్‌గేట్ వద్ద ఉండగా బండికి పంక్చర్ చేసి, దాన్ని రిపేర్ చేయిస్తామని నమ్మించి అత్యాచారం చేసి, కాల్చేసిన ఘటన మన కళ్ల ముందే కనబడుతుంది. ఇలాంటి దారుణాలపై పోలీసులు, రాజకీయ నాయకులు ఎలా స్పందించాలని ఆలోచన చేస్తే... నిజంగా బాధ అనిపించింది. హ్యాట్సాఫ్ టూ కేసీఆర్, తెలంగాణ పోలీసులు. జరగకూడని పరిస్థితుల్లో ఎన్‌కౌంటర్ జరిగింది. సినిమాలో అయితే హీరో ఎన్‌కౌంటర్ చేస్తే చప్పట్లు కొడతాం. ఆ సినిమా సూపర్ హిట్ అవుతుంది. ఇదే నిజ జీవితంలో జరిగితే... జరిగింది తప్పు ... ఇలా ఎందుకు చేశారని నిలదీస్తున్నారు. ఏదైనా జరిగితే బాధిత కుటుంబాలకు కావల్సింది వెంటనే ఉపశమనం. అలా తమకు సత్వర న్యాయం జరగాలని ప్రతి ఒక్కరూ ఎదురు చూస్తారు. మన దేశంలో చట్టాలను సవరించి, అంగీకార యోగ్యమైన పద్ధతిలో బలమైన చట్టాలను తీసుకురావాలి. ఇందు కోసం ప్రభుత్వం అందరి దగ్గర నుంచి సలహాలు, సూచనలు కోరుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. అయితే ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు మాత్రం సలహాలు ఇవ్వడం తప్ప అన్ని విమర్శలు చేశారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో క్రైమ్ రేటు పెరగటంతో పాటు, మహిళలపై అత్యాచారాలు, హత్యకేసులు ఎక్కువగా నమోదు అయ్యాయని అన్నారు. చంద్రబాబుగారిని సలహా ఇవ్వమని అడిగాం. కాని సలహా ఇవ్వడం తప్ప.. ఏ విధంగా విమర్శించాలో అన్ని విమర్శలూ చేశారు. ఉద్దేశాలు ఏమైనా... కూడా వాస్తవాల్లోకి మనం పోవాల్సి ఉందని సీఎం జగన్ పేర్కొన్నారు.

## ఎన్‌కౌంటరే గుణపాఠం

నేరస్థులు మాత్రమే మనషులు, వాళ్లకు మాత్రమే మనసులు ఉన్నాయి, వాళ్లకు మాత్రమే మానవ హక్కులు ఉన్నాయా.. ఈ ఆడపిల్లలకు లేవా.. కాబట్టి ఎన్‌హెచ్చార్సీ ఆలోచించాలి అని వ్యాఖ్యానించారు అత్యాచారాలు చేసిన నేరస్థుల్ని సపోర్టు చేస్తే.. మానవ హక్కుల సంఘాల వాళ్లను కూడా ఎవరూ పట్టించుకునే పరిస్థితి, గౌరవించే పరిస్థితి ఉండదు అన్నారు నేరస్థులకు సపోర్ట్‌కు నిలిస్తే వాళ్లకు వచ్చే లాభం లేదని గమనిస్తే మంచిదన్నారు. ఏళ్లకు, ఏళ్లు కేసుల్ని కొనసాగడం వల్ల నేరస్థులకు ధైర్యం వస్తోందని.. అఘాయిత్యాలు ఎక్కువ చేస్తున్నారని అభిప్రాయపడ్డారు.

అత్యాచారాలకు పాల్పడేవారిని జనం మధ్యలో చంపితేనే ఆడపిల్లలకు న్యాయం జరుగుతుందన్న ఆలోచన వచ్చింది కాబట్టే దేశవ్యాప్తంగా అందరూ సంబరాలు చేసుకుంటున్నారని రోజా వ్యాఖ్యానించారు. నిర్భయ ఘటన తర్వాత కొత్త చట్టాన్ని తీసుకొచ్చారని.. తర్వాత కూడా ఘటనలు జరిగాయని గుర్తు చేశారు. నిర్భయను రేప్ చేసిన వాళ్లకే ఇంత వరకు శిక్ష పడలేదు అన్నారు. ఇక ఆ చట్టం వల్ల నేరస్థులకు ఏం భయం వచ్చింది.. ఫాస్ట్ ట్రాక్ కోర్టులు పెట్టి వెంటనే శిక్ష వేస్తే ప్రజలకు నమ్మం ఏర్పడుతుందని వ్యాఖ్యానించారు. ఓ ఆడబిడ్డకు తల్లిగా పోలీసులు చేసిన పనిని పూర్తిగా సమర్థిస్తున్నాను అన్నారు.

## మహిళా రక్షణే ప్రభుత్వ ధ్యేయం

కిశోర బాలికలను చైతన్యపరిచి సాధికార పరచటానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. 11వేల గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు, 3వేల వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శుల పదవులను నోటిపై చేశామన్నారు. ఈ నియామకాలు ద్వారా పోలీసు సేవలు మరింత మెరుగుపడతాయన్నారు. మహిళలు, చిన్నారులకు మరింత రక్షణ కల్పించేందుకు మహిళా మిత్ర ఏర్పాటు చేశామని వెల్లడించారు. యువత, బాలలకు అవగాహన కల్పించి మహిళలపై నేరాలు తగ్గించడమే లక్ష్యమన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఇద్దరు పోలీస్ అధికారులు, మహిళా మిత్రలను సమన్వయకర్తలుగా చేసి మహిళా మిత్ర ఉద్దేశాలు, లక్ష్యాలపై శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు.

ఆపదలో ఉన్న మహిళలను తక్షణమే రక్షించడం కోసం సైబర్ మిత్ర ప్రత్యేక వాట్సాప్ నంబర్ 9121211100 ఏర్పాటు చేశామన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించటం, మహిళల్లో విశ్వాసాన్ని నింపటానికి బహిరంగ ప్రచారాలు, కేంద్ర ప్రభుత్వ డబ్ల్యూసీ మంత్రిత్వశాఖ మహిళా పోలీస్ వాలంటీర్ల వ్యవస్థను ప్రారంభించిందని వివరించారు. గృహహింస, బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, బహిరంగ ప్రదేశాల్లో మహిళలు ఎదుర్కొంటున్న హింస వంటివి నివేదించటం మహిళా పోలీస్ వాలంటీర్ల కర్తవ్యం అని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రతి జిల్లాల్లో 1500 మంది మహిళా పోలీసు వాలంటీర్లు పనిచేస్తున్నారని చెప్పారు. ఏపీలో మానవ రవాణా నిరోధక యూనిట్లు, ఏపీ మహిళాభ్యుదయం, శిశుసంక్షేమ శాఖ సభ్యులు, స్థానిక ఎన్జీవోల సభ్యుల సహకారంతో వ్యక్తుల రవాణా నిరోధించేందుకు చర్యలు చేపట్టామన్నారు. పోక్సో నేరస్తులపై హిస్టరీ షీట్లు తెరవాలని, పదేపదే అదే నేరాలకు పాల్పడుతున్న నేరస్తులను నిర్బందించాలని యూనిట్ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. పైలట్ విధానంలో ప్రకాశం జిల్లా పోలీస్ స్టేషన్లల్లో ప్రాజెక్ట్ అభయ్ ప్రారంభించామని సుచరిత పేర్కొన్నారు.

## సబ్సిడీ ధరలపై ఉల్లి అందిస్తున్నాం

కిలో ఉల్లి రూ. 25కే అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ఉల్లిని అధిక ధరకు కొని రాష్ట్ర ప్రజలకు సబ్సిడీ కింద తక్కువ ధరకు సరఫరా చేస్తున్నామని తెలిపారు. మహారాష్ట్ర, కర్నూలు, రాజస్థాన్ నుంచి కిలో రూ.120 కొనుగోలు చేసి ఏపీ మార్కెట్లలో రూ.25కు అందిస్తున్నామన్నారు. అదేవిధంగా ఉల్లి ధరల విషయంలో మొదటగా స్పందించిన రాష్ట్రం ఏపీనే అని పేర్కొన్నారు. కాగా సెప్టెంబర్ నెలలో 6,739 క్వింటాళ్ల ఉల్లిని అధిక ధరకు కొనుగోలు చేసి తొలి విడతలో కేజీ రూ. 28కి సరఫరా చేశామని, మరోనెల రోజుల పాటు ఇదే పరిస్థితి ఉండటంతో రూ. 25,85,18000తో ఉల్లిని కొనుగోలు చేశామని మంత్రి వివరించారు. కేంద్ర ప్రభుత్వం భారీ స్థాయిలో ఉల్లిని టర్కి, ఈజిప్టు నుంచి దిగుమతి చేసుకుంటోందని, ఆ స్టాక్ నుంచి 25000 మెట్రిక్ టన్నుల ఉల్లిని రాష్ట్రానికి ఇవ్వాలని కోరినట్లు మంత్రి వెల్లడించారు.

## రామాయపట్నం పోర్టు నిర్మాణాన్ని వెంటనే చేపట్టండి

నౌకాశ్రాయల నిర్మాణంపై ఇటీవల జరిగిన బిమ్‌స్టెక్ అంతర్జాతీయ సదస్సు సైతం రామాయపట్నం పోర్టు ఆవశ్యకతను ప్రసావించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. బిమ్‌స్టెక్ దేశాల మధ్య జరిగే వాణిజ్య లావాదేవీలపై రామాయపట్నం పోర్టు ప్రభావం గురించి ఈ సదస్సులో చర్చ జరిగినట్లు చెప్పారు. ఈ పోర్టును కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం నుంచి మేజర్ పోర్టు నిర్మాణానికి అనుమతులు సాధించడానికి బదులుగా గత ప్రభుత్వం రామాయపట్నంలో సొంతంగానే నాన్-మేజర్ పోర్టు నిర్మించాలని నిర్ణయించిందని ఆయన చెప్పారు. కానీ నేటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయంలో చాలా స్పష్టంగా ఉంది. రామాయపట్నంలో నాన్-మేజర్ పోర్టు స్థానంలో కేంద్ర ప్రభుత్వం హామీ మేరకు మేజర్ పోర్టు నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వమే పోర్టు నిర్మాణ బాధ్యతలను చేపట్టి త్వరితగతిన పూర్తి చేస్తుందని అన్నారు. తద్వారా రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయాలన్నది తమ ప్రభుత్వ ఆకాంక్ష అని ఆయన అన్నారు. మేజర్ పోర్టు నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రామాయపట్నంలో 3 వేల ఎకరాల భూమిని గుర్తించింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం అమలులోకి వచ్చి ఇప్పటికే అయిదేళ్ళు పూర్తయినా రామాయపట్నం పోర్టు నిర్మాణం హామీని నెరవేర్చమంటూ ఇప్పటికీ మేము పార్లమెంటులో గొంతెత్తి అరవవలసి రావడం దురదృష్టకరమని అన్నారు. పోర్టు ప్రాజెక్ట్ ప్రక్రియను చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన దాని నిర్మాణం పూర్తి చేసేందుకు వీలుగా నిధులు మంజూరు చేయవలసిందిగా ఆయన కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## విశ్వసుందరిగా జోజిబిని టుంజీ

మాట్లాడుతూ.. 'నా రంగు, నా జుట్టును చూసి ఎవరూ అందంగా ఉందని అనరు. అలాంటి ప్రపంచంలో నేను పెరిగాను. ఇక అలాంటి వివక్షకు ముగింపు పలికే సమయం ఇదే అని నేను భావిస్తున్నా' అని చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు. 26 ఏళ్ల టుంజీ స్వస్థలం దక్షిణాఫ్రికాలోని సోలో. లింగ ఆధారిత వివక్ష, హింసకు వ్యతిరేకంగా ఆమె పోరాటం చేస్తున్నారు. ఈ పోటీలో భారత్ కు చెందిన వర్తికా సింగ్ టాప్ 201లో కూడా చోటు దక్కించుకోలేకపోయారు.

## ఉల్లి రాజకీయాలొద్దు

వాస్తవాలను చెప్పడానికి తమకు అవకాశం ఇవ్వట్లేదన్నారు. పీపీఏలపై నిపుణుల కమిటీ వేశారని, కానీ ఏం తేల్చలేకపోయారని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని కోర్టులు కూడా తప్పుపట్టాయని గుర్తుచేశారు. ప్రతిపక్షానికి స్పీకర్ మైక్ కూడా ఇవ్వడం లేదని, స్పీకర్ కనీస సాంప్రదాయాలను పాటించడం లేదని మండిపడ్డారు. అసెంబ్లీలో విచిత్రమైన పరిస్థితి నెలకొందన్నారు. తమ వాయిస్, విజువల్స్ లేకుండా చేశారని చంద్రబాబు ధ్వజమత్తారు.

మహిళలపై వైసీపీ ఎమ్మెల్యేలు దాడులు చేస్తున్నారు

మహిళల భద్రతపై బిల్లు పెట్టామని చెబుతున్నారని, బిల్లుకు, చర్చకు తేడా తెలియకుండా అసెంబ్లీలో వ్యవహరిస్తున్నారని టీడీపీ అధినేత చంద్రబాబు మండిపడ్డారు. మహిళలపై వైసీపీ ఎమ్మెల్యేలు దాడులు చేస్తున్నారని ఆరోపించారు. మీడియాపై కేసులు వేయడానికి జీవో తీసుకొచ్చారని, అసెంబ్లీ సమావేశాల్ని చూపించకుండా 3 ఛానెళ్లపై నిషేధం విధించారని దుయ్యబట్టారు.

# వరికి మద్దతు ధర ప్రకటించాలి

- జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి
- సిపిఎం డిమాండ్

విశాఖ సిటీః దళారుల బారి నుండి రైతులను కాపాడడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వరికి మద్దతు ధర ప్రకటించి, జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది. గత సంవత్సరం వర్షాభావ పరిస్థితుల వలన జిల్లాలో రైతులు పంటలపై పెట్టిన పెట్టుబడులు నష్టపోవడం జరిగింది. కొద్దిపాటిగా పండిన పంటలకు పెట్టుబడులు కూడా రాలేదు. చివరి దశలో ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించి కో-ఆపరేటివ్ సొసైటీలు, డిఆర్‌డిఏల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి కొనుగోలు చేశారు. అప్పటికే దళారీలు, ప్రైవేట్ వ్యాపారస్తులు రైతుల వద్దకు వెళ్ళి అతితక్కువ ధరలకు కొనుగోలు చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు.

ఈ సంవత్సరం వర్షాలు అనుకూలంగా పడ్డాయి. వరి దిగుబడి ఆశాజకనంగా వస్తుంది. ఈ ఏడాది కూడా రైతులు ప్రైవేట్ వ్యాపారస్తుల దగ్గర డబ్బులు వడ్డీలకు తెచ్చి పంటలపై అధిక పెట్టుబడులు పెట్టారు. ప్రైవేట్ వ్యాపారస్తులు, దళారీలు రైతుల అవసరాలను అవకాశంగా తీసుకొని నేరుగా రైతుల దగ్గరకు వెళ్ళి బస్తా రూ.1100 నుండి రూ.1200లు వరకు ధర ఇచ్చి కొనుగోలు చేస్తున్నారు.

అప్పులు తీర్చడం కోసం నూర్పులు చేస్తున్న ప్రాంతంలోనే అమ్మేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ కోరుతున్నది.

# జపాన్ సైన్స్ ప్రోగ్రామ్‌కు గీతం విద్యార్థుల ఎంపిక




సాగర్‌నగర్ః జపాన్‌లోని షిబోరా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో జపాన్ సైన్స్ అండ్ టెక్నాలజీ సకురా సైన్స్ ప్రోగ్రామ్‌కు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ వైజ్ఞానిక యాత్రలో భాగంగా గీతం విద్యార్థులు ప్రపంచంలోనే పెద్దదయిన జపాన్‌లోని సివిల్ ఇంజనీరింగ్ పరిశోధనా అభివృద్ధి కేంద్రం హజామా ఆండోకార్పోరేషన్‌ను సందర్శించారు. సివిల్ ఇంజనీరింగ్‌లో జరుగుతున్న అధ్యయనాలను పరిశీలించారు. అనంతరం అగ్ని ప్రమాదాలు, భూకంపాలు, వరదల సమయంలో అనుసరించాల్సిన ప్రణాళికపై జపాన్‌లోని షిబోర ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జరిగిన అవగాహనా కార్యక్రమానికి హాజరయ్యారు. యూనివర్సిటీ ఆఫ్ టోక్యోలోని డిజస్టర్ మిటిగేషన్ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణలో పాల్గొన్నారు. గీతం సివిల్ ఇంజనీరింగ్ పరిశోధకుడు డాక్టర్ ముకుంద్ ఆధ్వర్యంలో ఈ వైజ్ఞానిక పర్యాటన ముగించుకుని ఇటీవలె నగరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గీతం విద్యార్థులను ఎంపిక చేసిన సంస్థకు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ ధన్యవాదాలు తెలిపారు.

# పీపీఏలపై అత్యున్నత కమిటీ సమీక్ష

అమరావతి: విద్యుత్ ఒప్పందాలపై ప్రభుత్వం స్పష్టత నిచ్చింది. విద్యుత్‌పై కేబినెట్ సబ్ కమిటీ నివేదిక ఇచ్చే పరిస్థితిలో ఉందని, పీపీఏలపై అత్యున్నతమైన కమిటీ సమీక్ష చేస్తోందని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తెలిపారు.


**భారతీయ రైల్వేలు**

భారత ప్రభుత్వం
రైల్వే మంత్రిత్వ శాఖ (రైల్వే బోర్డు)
నెం. ఆర్ఎస్(పిఓఎల్)/58/0501/1/2019 న్యూఢిల్లీ, తేది. 09.12.2019

**సవరణ నెం.1**

ప్రాథమిక నూనెల సేకరణ కోసం ఇ-టెండర్ నోటీసు నెంబర్ 2019 పిఓ టిసికి శ్రద్ధ వహిస్తారు, అనగా మూడు అంశాలు. రైల్వే మంత్రిత్వ శాఖ (రైల్వే బోర్డు) యొక్క ఎల్‌డిఓ, ఎఫ్ఓ & ఎస్‌కెఓ 10.12.2019 ప్రారంభానికి రానుంది. సవరణను అనుసరించి "టెండర్ సమర్పించిన తేదీకి దీని ద్వారా అధికారం ఉంది:

రైల్వే మంత్రిత్వ శాఖ (రైల్వే బోర్డు) ఇ-టెండరు ప్రకటన నెం. 2019 పిఓ టిసి కొరకు ప్రైమరీకు ప్రొక్యూర్‌మెంట్ మూడు ఐటంలకు వివిజెడ్. ఎల్‌డిఓ, ఎఫ్ఓ & ఎస్‌కెఓ.

| ప్రచురితమైనది | చదువుకోవల్సినది |
|---|---|
| టెండరు సమర్పణకు చివరి తేది మరియు సమయం 10.12.2019 14.30 గం.ల వద్ద | టెండరు సమర్పణకు చివరి తేది మరియు సమయం 26.12.2019 14.30 గం.ల వద్ద |

టెండరు ప్రకటన యొక్క అన్ని ఇతర నియమ నిబంధనలు యధాతథం.

3929/19 డైరక్టర్, రైల్వే స్టోర్స్(ఎం), రైల్వే బోర్డు

వినియోగదారులకు చిరునవ్వుతో సేవలు


# విఎంఆర్డిఏ గ్రీవెన్స్‌కు 17 దరఖాస్తులు



సిరిపురం: ప్రతి సోమవారం విఎంఆర్డిఏ లో నిర్వహించే ఓపెన్ ఫోరం గ్రీవెన్స్‌కు ఈవారం 17 దరఖాస్తులు అందాయి. ఈ దరఖా స్తులను విఎంఆర్డిఏ కమిషనర్ పి. కొటేశ్వర రావు స్వీకరించారు. అందిన దరఖాస్తులలో 6 దరఖా స్తులు అలాట్‌మెంట్‌కు సంబంధిం చినవి కాగా సెక్రెటరీ ఏ.శ్రీనివాస్ కు అందజేశారు. 6 దరఖాస్తులు ఎస్టేట్ విభగానికి, 5 ప్లానింగ్ విభాగానికి సంబం ధించినవి కాగా ఎస్టేట్ అధికారి లక్ష్మణ మూర్తి, చీఫ్ అర్బన్ ప్లానర్ సురేశ్‌కు దరఖాస్తులను పరి శీలించి పరిష్కరించాలని అందజేశారు. ఈ గ్రీవెన్స్ నందు చీఫ్ అక్కౌంట్స్ అధికారి హరిప్రసాద్, ఈఈ లు బలరామ రాజు, భవాని శంకర్, మురళీకృష్ణ, ఉమా శంకర్, బచినైదూ, సోమశేఖర్ , డి. డి దొర, ప్లానింగ్ అధికారులు హాజరైనారు.

# స్టీలు ప్లాంట్‌లో విశాఖ బాలోత్సవం ప్రారంభము




ఉక్కునగరంః సోమవారం ఉదయం నుంచి 2 రోజులపాటు వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ నిర్వహిస్తున్న విశాఖ బాలోత్సవం స్టీల్ ప్లాంట్ టౌన్ షిప్, సెక్టర్ 5 లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళా క్షేత్రం లో ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యింది. దీనికి ముఖ్య అతిధిగా శ్రీ. కె.సి.దాస్, డైరెక్టర్ పర్సనల్ ,స్టీల్ ప్లాంట్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ లో వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ ఇటువంటి ప్రోగ్రాం పెట్టడం ఆనందదాయకం. అన్ని పాటశాలలో ఇటువంటి ప్రోగ్రాం జరగాలి. చాలా ఈవెంట్స్ జరుగుతున్నాయి. ఇవి బాలల్లో మంచి మార్పుకు దోహదపడతాయి అన్నారు. ప్రజారోగ్య వేదిక డా. రమేష్ బాల్యంలో వారికి ఇటువంటివి అలవాటు చెయ్యకపోతే భవిష్యత్లో ఎప్పుడూ అవకాశం రాదు. కళల పట్లపట్ల ఆశక్తి నిపెంచాలి. చైల్డ్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గొండు సీతారం మాట్లాడుతూ బాల్యం భయంకరంగా వుంది, సమాజం వారి పైన దాడి చేస్తున్నది. వారి బల్యాన్ని అనేక రకాలుగా చిదిమి వేస్తున్నారు. అటువంటి వాటికి విరుగుడు పిల్లల్లో చిన్నప్పుడునుంచే అన్నింటి పట్ల ఆసక్తిని పెంపొందించాలి. పి.భాస్కర రావు,ప్రెసిడెంట్, జిప్సా, సీతామహా లక్ష్మి ప్రముఖ న్యాయవాది, సి డబ్లు సి సెక్రటరీ శేషగిరి, స్టీలు ప్లాంట్ పూర్వ జి.ఎం.రంగారెడ్డి,సి.ఆర్.పి.ఎఫ్ జిల్లా అద్యక్షుడు సురేష్ పాల్గొనారు.

జడ్జీలు గా స్టీలు ఉద్యోగులు, ప్రజానాట్యమండలి, జన విజ్ఞాన వేదిక, స్కూలు టీచర్లు పాల్గొన్నారు. 70 పాఠశాలల నుండి 800 పిల్లలు పాల్గొన్నారు. మొదటి రోజు అకడమిక్ ఈవెన్ట్సు 26 రకాలు సాంస్క ృతిక అంశాలు 13 రకాలు జరిగాయి.

# పెంచిన ఆర్.టి.సి చార్జీలు తగ్గించాలి

**చోడవరంలో రాస్తారోకో**



చోడవరంః పెంచిన ఆర్.టి.సి చార్జీలు తక్షణం తగ్గించాలంటూ చోడవరం పట్టణంలో సోమవారం రాస్తారోకో నిర్వహించారు.

సి.పి.ఐ పార్టీ నాయకులు రెడ్డి అప్పలరాజు తదితరుల ఆధ్వర్యంలో స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయం వద్ద ప్రధాన రహదారిపై పార్టీ జెండాలు చేతబూని చార్జీలు తగ్గించాలని నినాదాలు చేశారు.

వీటితో పాటు నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతూ సామాన్యులకు భారంగా మారాయని, ప్రభుత్వం తక్షనం ధరలు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రీ పిహెచ్‌డి పరీక్షలు ప్రారంభం

**పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్**



ఆంధ్ర విశ్వకళాపరిషత్‌ట ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల పరిధిలో జరుగుతున్న ప్రి పిహెచ్‌డి పరీక్ష కేంద్రాలను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ సోమవారం మధ్యాహ్నం సందర్శించారు. డిసిఎంఎస్ అనెక్సర్ భవనంలో జరుగుతున్నర పరీక్షలను ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.సత్యనారాయణతో కలసి పరిశీలించారు. మెత్తం 136 విద్యార్థులు దరఖాస్తు చేయగా 14 మంది గైర్హాజరయ్యారు.

సబ్జెక్టుల వారీగా పరిశీలిస్తే అత్యధికంగా కామర్స్‌మేనేజ్‌మెంట్‌లో 38, ఎకనామిక్స్‌లో 15, ఎడ్యుకేషన్‌లో 10, హిందీ 05, జర్నలిజం 2, సంగీతం 3, పొలటికల్ సైన్స్ 2, ఫిజికల్ ఎడ్యుకేషన్ 6, సోషల్ వర్క్ 4, సంస్కృతం 1, ఫిలాసఫీ 3, తెలుగు 22, యోగాలో 4 అభ్యర్థులు దరఖసాస్తుచేశారు. కార్యక్రమంలో డాక్టర్ టి.షారోన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ కమిషనర్‌కు 30 ఫిర్యాదులు

విశాఖపట్నం: జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 30 ఫిర్యాదులు అందాయి. జివియంసి కమిషనర్ డా.జి.సృజన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి 6, రెండవ జోన్‌కు సంబంధించి 7 , మూడవ జోన్‌కు సంబంధించి 3, నాలుగవ జోన్‌కు సంబంధించి 5, ఐదవ జోన్‌కు సంబంధించి 2, ఆరవ జోన్‌కు సంబంధించి 3, ఏడవ (అనకాపల్లి) జోన్‌కు సంబంధించి ఒకటి, ఇతర ఫిర్యాదులు మూడు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

# కలెక్టరేట్‌లో స్పందనకు వచ్చే అర్జీలు పెండింగ్‌లో లేకుండా చూడాలి

- జాయింట్ కలెక్టర్ ఎల్. శివ శంకర్
- స్పందనకు 837 దరఖాస్తులు

విశాఖపట్నం: స్పందనకు వచ్చే అర్జీలు పెండింగ్ లో లేకుండా చూడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎల్. శివ శంకర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యకమంనకు వచ్చిన పఅర్జీలను ఆయన స్వీకరించారు. ఆయా శాఖలకు సంబంధించి పలు సమస్యలపై అర్జీలను ఆయన స్వీకరించారు. స్పందనకు 837 అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ -2 ఎం.వి. సూర్యకళ, జిల్లా రెవెన్యూ అధికారి ఎం శ్రీదేవి, ఎపిఐఐసి ఎసిడి ఎస్డి అనిత, స్టీల్ ప్లాంట్ ఎస్డిసి పద్మలత, ఎన్ఎఓబి శ్రీనివాసరెడ్డి స్పందన అర్జీలను స్వీకరించారు.

# స్పందన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యతనివ్వండి

**- జివియంసి స్పందనకు 173 పిర్యాదులు**
**.. జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన**



విశాఖపట్నం: స్పందనలో నమోదైన ఫిర్యాదుదారులను సందర్శించి ఎన్ని రోజులలో పరిష్కరిస్తారన్నది తెలియజేయాలని జివియంసి కమిషనర్ డా.జి.సృజన పేర్కోన్నారు. అదేవిధంగా ఫిర్యాదు పరిష్కారం అయిన తరువాత ఆ విషయాన్ని ఫిర్యాదు దారుకు తెలియజేయడంతోబాటు స్పందన రిజిష్టర్‌లో నమోదు చేయాలని వివరించారు. జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి మొత్తం 173 ఫిర్యాదులు అందాయి. జివియంసి కమిషనర్ డా.జి.సృజన ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 90, ఒకటవ జోన్‌కు సంబంధించి 17, నాలుగవ జోన్‌కు సంబంధించి 7, ఐదవ జోన్‌కు సంబంధించి 52, ఆరవ జోన్‌కు సంబంధించి 7 ఫిర్యాదులందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 22, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 5, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 45, ఇఇ(పి.ఎల్ అండ్ సి) విభాగానికి సంబంధించి రెండు, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 22, యుసిడి విభాగానికి సంబంధించి 15, అదనపు కమిషనర్-1 కు సంబంధించి ఆరు, ఇతరులకు సంబంధించి 56 పిర్యాదులు అందాయి.

# ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సతీమణి భారతి జన్మదిన వేడుకలు



భీమునిపట్నం: ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి సతీమణి వై.ఎస్.భారతి జన్మదిన వేడుకలు భీమిలి అవంతి క్యాంప్ కార్యాలయంలో పట్టణ మహిళ అధ్యక్షురాలు జీరు సుజాత నిర్వహించి కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ వై.యెస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కి తమవంతు సేవలు సాక్షి మీడియా,పత్రిక,ద్వారా అందిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్,చిల్ల ప్రమీల,రాజేశ్వరి,దుర్రి రామయమ్మ,జీరు పద్మ,జీరు హేమ,లక్ష్మీ, భీమిలి పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దాలి

- పరిశ్రమల స్థాపనకై కేంద్ర విధానాలు ఉన్నతంగా ఉన్నాయి
- అవంతి వ్యవస్థాపక అభివృద్ధి కేంద్రం ఈడిసి సమన్వయకర్త డాక్టర్ జి జోగారావు



భీమునిపట్నం : తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ సంస్థ సూక్ష్మ చిన్న మరియు మధ్యతరగతి వ్యవస్థాపక ఎం ఎస్ ఎం ఈ మరియు అవంతి ఇంజనీరింగ్ కళాశాల సంయుక్తంగా నిర్వహించిన జాతీయ పారిశ్రామిక ప్రేరణ సదస్సు 2కె 19 ప్రారంభోత్సవంలో 6 కేంద్ర మరియు ప్రభుత్వ సంస్థలు పాల్గొని నైపుణ్యం భారతావనిలో భాగంగా ఇంజనీరింగ్ విద్యార్థు లను గొప్ప నైపుణ్య వంతులుగా తీర్చి దిద్ది వారిలో విన్నూత ఆలోచనలను ప్రేరణలను ఆచరణాత్మకంగా తీర్చి దిద్ది సమాజ శ్రేయస్సుకు వినియోగ పడేలా చేయాలని అన్ని సంస్థలు ఈ జాతీయ సదస్సులో పాల్గొంటున్నారని అవంతి వ్యవస్థాపక అభివృద్ధి కేంద్రం ఈ డి సి సమన్వయకర్త డాక్టర్ జి జోగారావు మరియు ఎం ఎస్ ఎం ఈ అసిస్టెంట్ డైరెక్టర్ ఏ శ్రీనివాసరావు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల ప్రచార అధికారి కిరణ్ కుమార్ పాల్గొని విద్యార్థులలో విన్నూత ఆలోచనలకు శిక్షణ ఇచ్చి తద్వారా నూతన పరిశ్రమ స్థాపనకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక పథకాలను మరియు వాటిని పొందే విధానాలు మార్గాలపై అవగాహన కల్పించారు పరిశ్రమ స్థాపన పై అనేక సందేశాలను నివృత్తి చేసి విద్యార్థులలో ప్రేరణ కల్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం ప్రతినిధి బి హెచ్ ఆర్ బ్రహ్మ మరియు రాష్ట్ర సాంకేతిక కేంద్రం ప్రతినిధి బి రెడ్డి పాల్గొని నైపుణ్య భారతదేశ సంస్థ అనేక నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహిస్తుందని విద్యార్థి దశలోనే వారి ఆలోచనలు సామాజిక అవసరాలను వినియోగించుట కు బిజినెస్ ఇంకుబేటర్ ద్వారా సుమారు 10 లక్షల నుండి 15 లక్షల వరకు కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు అందజేస్తుందని శాస్త్రీయ ఆలోచనలు రూపు దాల్చే విధానాన్ని ప్రాజెక్ట్స్ తయారు చేసే మార్గాలను తెలియజేశారు

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఎన్ యు గణేష్ కళాశాల సెక్రటరీ ప్రియాంక మేనేజింగ్ డైరెక్టర్ హాయ్ శ్రవణ్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ ఎం నందీష్ డైరెక్టర్లు ఎ చంద్ర శేఖర్ ఎస్ రాఘవరావు లో పాల్గొన్నారు.

విజయభాను

## సంపాదకీయం

## లైంగికదాడుల జాడ్యం వదలాలి

షాద్ నగర్ యువతి లైంగికదాడి-హత్య కేసులోని నలుగురు నిందితులు శుక్రవారం తెల్లవారు జామున ఎన్‌కౌంటర్‌లో మరణించడంతో ఈ ఉదంతం అనూహ్యమైన ముగింపునకు వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం - ఘటనా క్రమాన్ని రూపకల్పన చేసుకోవడానికి, ఆధారాలు సేకరించడానికి పోలీసులు నిందితులను నేరం జరిగిన స్థలానికి తీసుకొని వచ్చినప్పుడు ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ లైంగికదాడి జరిగిన వెంటనే రాష్ట్ర పోలీసులు అతివేగంగా అనుమానితులను అరెస్టు చేయగలిగారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును ఫాస్ట్‌ట్రాక్‌లో విచారించడానికి ఏర్పాట్లు చేసింది. ఏసీపీల నేతృత్వంలో బృందాలను ఏర్పాటు చేసి అన్నికోణాలలో దర్యాప్తును సాగిస్తూ, ఆధారాల సేకరణ సాగించింది. దోషులుగా నిర్ధారణ అయిన తరువాత కూడా ఏండ్ల కొద్ది శిక్షలు అమలుకావడం లేదనే అసంతృప్తి దేశవ్యాప్తంగా పేరుకొనిపోయిన నేపథ్యంలో కేసు దర్యాప్తును వేగంగా సాగించాలనే దృఢమైన సంకల్పాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శించింది. దేశవ్యాప్తంగా తమ పని తీరుపై ప్రశంసలు అందుకుంటున్న నేపథ్యంలో ఈ కేసు అప్రతిష్ఠను తెచ్చిపెట్టిందనే అభిప్రాయం పోలీసులకు ఏర్పడ్డది. దీంతో పోలీసులు కూడా దీనిని పట్టుదలగా స్వీకరించారు. కొందరు ఆగ్రహంతో అనుమానితులపై దాడికి దిగాలనే ప్రయత్నాలు చేశారు. దీంతో ఈ కేసులో అత్యంత జాగ్రత్తను పాటించవలసి వచ్చింది. ఈలోగా దర్యాప్తు క్రమంలో ఎన్‌కౌంటర్‌తో ఈ కేసు మరో మలుపు తిరిగింది. మరోవైపు దేశవ్యాప్తంగా లైంగికదాడుల పట్ల ఇంకా ఆందోళన సాగుతూనే ఉన్నది. పార్లమెంటులో సాగిన చర్చ ఈ దారుణాలు దేశాన్ని ఎంతగా కలిచివేస్తున్నాయో వెల్లడిస్తున్నది. దేశవ్యాప్తంగా లైంగికదాడులపై ఆందోళనలు సాగుతున్న దశలోనే ఉత్తర ప్రదేశ్‌లో ఉన్నావ్ లైంగికదాడి బాధితురాలిపై జరిగిన దాడి దిగ్భ్రాంతిని కలిగిస్తున్నది. ఇప్పటికే లైంగికదాడికి, కుటుంబంపై దాడులకు గురై బిక్కుబిక్కుమంటూ బతుకీడుస్తున్న ఉన్నావ్ బాధితురాలు గురువారం కోర్టుకు హాజరుకావడానికి పోతున్నప్పుడు ఆమెను తీవ్రంగా కట్టెల తో కొట్టడంతోపాటు కత్తితో పొడిచి తగుల బెట్టారు. ఒళ్ళంతా తీవ్రంగా కాలిన ఆమె ఇప్పుడు ఢిల్లీలోని దవాఖానలో చావుబతుకుల మధ్య ఉన్నారు. గతంలో ఆమెపై లైంగికదాడి జరిపినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నవారే, ఆమె న్యాయం కోసం పోరాడుతున్నందుకు కక్షతో పదేపదే దాడులకు పాల్పడుతున్నారు. ఉన్నావ్‌లో 2017 జూన్‌లో పదిహేడేండ్ల బాలికపై సామూహిక లైంగికదాడి జరిగింది. ఇందులో బీజేపీకి చెందిన శాసనసభ్యుడిపై ఆరోపణలు ఉన్నాయి. ఆ తరువాత తీవ్ర ఆరోపణలు రావడంతో ఆయనను పార్టీ నుంచి బహిష్కరించి నప్పటికీ, ఆయన దారుణాలు యథావిధిగా సాగుతున్నాయి. బెదిరింపులు, దాడుల మూలంగా బాధితురాలు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి నివా సం ముందు ఆత్మహత్యాయత్నం చేసింది. ఆ తరువాత బాధితురాలి తండ్రి జుడీషియల్ కస్టడీలో మరణించాడు. గత జూలైలో ఆమె ప్రయాణిస్తున్న వాహనాన్ని అనుమానాస్పద రీతిలో ఒక ట్రక్కు గుద్దుకోవడంతో, ఆమె గాయపడగా, ఇరువురు బంధువులు మరణించారు. ఇప్పుడు గురువారం మళ్ళా ఆమెపై దాడి జరిగింది. ఇంచుమించు ఇదే కాలంలో జమ్ములో ఒక ఏడేండ్ల బాలిక అపహరణ, లైంగికదాడి జరిగింది. ఈ ఉదంతంలో బీజేపీ పెద్దలు నిందితులకు మద్దతు ఇవ్వడంపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వచ్చాయి. దేశవ్యాప్తంగా దుమారం చెలరేగినా బాధితురాలికి న్యాయం జరుగుతుందన్న భరోసా ఇప్పటికీ లభించడం లేదు. ఇదీ దేశవ్యాప్తంగా బాధిత మహిళల పరిస్థితి. షాద్‌నగర్ వంటి లైంగికదాడులతో పోలిస్తే ఉన్నావ్, కథువా వంటి దారుణాలు భిన్నమైనవి. ఏ కేసులోనైనా దర్యాప్తు, విచారణ సుదీర్ఘకంగా సాగినప్పటికీ, నేరస్థులపై నిష్పాక్షిక దర్యాప్తు సాగుతుంది. కానీ ఉన్నావ్ వంటి ఘటనల్లో అధికారంలో ఉన్న పెద్ద మనుషులపైనే ఆరోపణలు ఉన్నా యి. అధికారంలో ఉన్న వారు చట్టాన్ని పక్కదారి పట్టిస్తారు. చట్టబద్ధపాలన సాగుతున్న మన వ్యవస్థలో ఇటువంటి పోకడలను తీవ్రంగా పరిగణించాలె. లైంగికదాడుల వంటి దారుణాలను రాజకీ య, మత కోణంలో చూడకూడదు. ఎన్నికల సందర్భంలో లేదా అధికార పార్టీని ఇరుకున పెట్టే లక్ష్యంతో మీడియా కొన్ని కేసులను సంచలనాత్మకం చేయడం కూడా మంచి పద్ధతి కాదు. పార్లమెంటులో లైంగిక దాడుల విషయమై ఇంకా చర్చ సాగుతూనే ఉన్నది. ఈ చర్చ అంతా రాజకీయ కోణంలోనే సాగుతున్నది. అంతే తప్ప చట్టసభ సభ్యులు ఇంత తీవ్రమైన అంశంపై పరిణత చర్చ సాగించడం లేదు. ఇది రాజకీయ ఇతర్రతా అజెండాలకు అతీతమైన అంశం. లైంగికదాడుల వంటి సామాజిక జాడ్యాలను అరికట్టడానికి తక్షణం, దీర్ఘకాలికంగా చేపట్టవలసిన వ్యూహాలపై దృష్టి సారించడం రాజకీయ నాయకులు, మీడియాతో పాటు అన్నివర్గాల బాధ్యత. మహిళల పట్ల గౌరవంగా ఉండే సంస్కృతిని సమాజంలో పాదుకొల్పడం ఎట్లా అనేదే ప్రధానాంశంగా చర్చ సాగాలె. ఇందుకు చట్టాన్ని కఠినతరం చేయడం ఒక్కటే సరిపోదు.

# చట్టాలపై అవగాహన ఉండాలి



నాతవరం : చట్టాలపై అవగాహన పెంపొందించుకొని తద్వారా ఆత్మస్థైర్యం కలిగి ఉండాలని నాతవరం ఎస్సై జె.రమేష్ అన్నారు. సోమవారం తాండవ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్‌లో విద్యార్థినులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోలీసుశాఖ ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నంబర్ల వినియోగంతో బాధితులకు సత్వర న్యాయం జరుగుతుందన్నారు. అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలని, తమకు ఏవిధమైన అనుమానం వచ్చినా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఎవరికైనా ఆపద సంభవించనుందని అనిపిస్తే వెంటనే 100, 112, 181 నెంబర్లకు ఫోన్ చేస్తే సత్వర సాయం అందిస్తారని తెలి పారు. కావున విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో విత్తనాలు, ఎరువులు



గొలుగొండ : గ్రామ స్థాయిలోనే రైతు భరోసా కేంద్రాల వద్ద రైతులకు విత్తనాలు, ఎరువులు, యాంత్రీకరణ పరికరాలను అందుబాటులో ఉంచుతామని అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ గీతాశైలజ తెలిపారు. మండలంలో వ్యవసాయశాఖ గుర్తించిన ఐదు సచివాలయల రైతు భరోసా కేంద్రాలను ఆమె సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల రైతులకు అందజేసే అంశాలపై ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయాలు వద్ద రైతులకు వ్యవసాయ రంగానికి సంబంధించిన వాటిని అందుబాటులో ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దానికి సంబంధించి మండలంలో ఏఎల్‌పురం, చోద్యం, పాతమల్లంపేట, గొలుగొండ, చీడిగుమ్మల సచివాలయాలను గుర్తించి రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మధుసూధనరావు, వైసిపి పార్టీ సీనియర్ నాయకులు సుర్ల గిరిబాబు, లెక్కల సత్యనారాయణ, ఎంపిఇఒలు వరలక్ష్మి, కుమారి, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు చెన్నుపాటికి యుటిఎఫ్ ఘన నివాళి

అచ్యుతాపురం : ఉపాధ్యాయ ఉద్యమ పితమహుడు చెన్నుపాటి లక్ష్మయ్య 51 వ వర్థంతి సందర్భంగా సోమవారం మండలంలో గొర్లెదర్మవరం పాఠశాలలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో చెన్నుపాటి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు .

ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు వి లక్ష్మి మాట్లాడుతూ సమాజాభివృద్ధికి జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు చెన్నుపాటి వర్థంతిని జరుపుకొని




ఆయన ఆశయాలతో ముందుకి సాగడం యుటిఎఫ్ సాంప్రదాయం , కర్తవ్యం అన్నారు. యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సబ్బారపు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజంలో బాగం కావాలని వారి కష్టసుఖాలలో పాలుపంచుకోవాలని చెన్నుపాటి చేసిన దిశా నిర్దేశంతో యుటిఎఫ్ సామాజిక స్ఫూహతో పనిచేస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో మహిళా కమిటి కన్వీనర్ సుభాషిణిదేవి , జి ఎస్ ప్రకాష్ , అన్నపూర్ణేశ్వరి , సువర్ణ సుధారాణి , లక్ష్మి జ్యోతి , మోహన లక్ష్మి కుమారి , కరుణ కుమార్ తదితరులు ఉన్నా రు .

# కేంద్ర మంత్రుల గైర్హాజరుపై ఉప రాష్ట్రపతి ఆగ్రహం

న్యూఢిల్లీ : రాజ్యసభకు ఎంపీలు, కేంద్ర మంత్రులు గైర్హాజరవుతుండటంపై ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు తమ పేర్లపై సభకు పత్రాలు సమర్పించేందుకు నోటీసులు ఇచ్చిన తర్వాత కూడా సభకు గైర్హాజరుకావడం ఆమోదయోగ్యం కాదన్నారు. సభకు హాజరు కాలేకపోవడానికి కారణాలేమిటో తన చాంబర్‌కు వచ్చి, వివరణ ఇవ్వాలని ఆదేశించారు. కొందరు మంత్రుల పేరుపై సోమవారం దాదాపు 12 పేపర్లను సభలో ప్రవేశపెట్టేందుకు ఏర్పాట్లు జరిగాయి. కానీ వీరిలో కొందరు మంత్రులు సభకు రాలేదు. గైర్హాజరైనవారు ముందుగా రాజ్యసభ చైర్మన్ అనుమతి పొందారా? లేదా? అనేది స్పష్టంగా తెలియదు.

రాజ్య సభ ప్రారంభం కాగానే మంత్రుల పేరుపై నమోదైన పేపర్స్‌ను సమర్పించాలని కోరారు. దీంతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేరు మీద లిస్ట్ అయిన పేపర్స్‌ను శ్రీపాద్ యెస్సో నాయక్ సమర్పించారు.

ప్రకాశ్ జవదేకర్ తరపున బాబుల్ సుప్రియో సమర్పించారు. దీంతో రాజ్యసభ చైర్మన్ ఎం వెంకయ్య నాయుడు మంత్రులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఉత్సాహంగా కాళ్లవారి వనమహోత్సవం

## దశాబ్దాలకాలం అనంతరం ఒకేచోట కలసిన కుటుంబ సభ్యులు



చోడవరం : ఇటీవల కాలంలో పాఠశాలలు, కళాశాల పూర్వ విద్యార్థుల కలయిక తరచుగా చూస్తూ స్నేహంలోని మాధుర్యాన్ని పిల్లలకు తెలియచేస్తున్నాం. అయితే ఈ మధ్యకాలంలో సమాజంలోని మార్పులు, వివిధ కారణాల వలన ఉమ్మడి కుటుంబాలు కాస్త చిన్న కుటుంబాలుగా చీలిపోతున్నాయి. దీనివలన ప్రస్తుతం ఉన్న చిన్నపిల్లలకు వారి కుటుంబ పెద్దలు, సభ్యులు మా అనేవారు ఇంతమంది ఉన్నారు అనే భావనే రావడం లేదు. ఇలాంటి తరుణంలో కుటుంబం మొత్తాన్ని ఒక్కదక్కరకు చేర్చి పూర్వ వైభవాన్ని భవిష్యత్తు తరాలకు అందించాలనే ఉద్దేశ్యంతో గజపతినగరం గ్రామానికి చెందిన రిటైర్డు ఆర్మీ ఉద్యోగి కాళ్ల కృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని వెంకన్నపాలెం షిర్డీసాయిబాబా ఆలయం వద్ద కార్తీక దామోదరం వనభోజన మహోత్సవాన్ని ఆదివారం ఉత్సాహంగా నిర్వహించారు.ముత్తాతలు, తాతలు, మేనమామలు, అత్తలు, అన్నలు, చెల్లెల్లు,మనవలు, మనవరాళ్లు ఇలా అందరూ ఒకేచోట కలవడంతో ఆ ప్రాంతమంతా ఆత్మీయానురాగాలతో తడిసి ముద్దయింది. కుటుంబ పెద్దలు కాళ్ల అర్జునరావు, కాళ్ల జగ్గారావు, బుద్దా నూకాలమ్మ, కొణతాల మహేశ్వరరావు తదితరులు వారివారి అనుభవాలను కుటుంబ సభ్యులతో కలసి పంచుకుని ఆనందంగా గడిపారు.

ఎంత సంపాదించినా నా అనేవారు లేకపోతే ఆ పరిస్థితే వేరని, నేడు మన అనేవారు అందరూ ఉన్నా, ఎవరూలేని వారుగా ఉంటున్నారని, కుటుంబలో ఎవరి ప్రాధాన్యత వారిదేనని, పుట్టే బిడ్డ నుంచి పండు ముసలి వరకు ప్రతి ఒక్కరు కలసి మెలసి ఉంటే ఆ వేడుకే వేరని కుటుంబ పెద్దలు తమ మనోభావాలను వ్యక్తం చేశారు. మరింత మందికి ఆదర్శవంతగా కాళ్ల కన్నయ్యకుటుంబ సభ్యులు నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ఉన్నతస్థానాలలో స్థిరపడిన సుమారు 300 మంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సమయం

## గీతార్థం యిదిగో

- గీత ఒక కల్ప వృక్షము
- అది శ్రీ కృష్ణునిచే నాటబడినది
- వ్యాసునిచే పెంచబడినది
- ఉపనిషత్తులు దాని విత్తనములు
- జ్ఞాన ప్రభోదమే దాని అంకురం
- వివిధ శాస్త్ర రహస్యములు దాని కొమ్మలు
- విషయ విరక్తి, సహనము దాని చిగుళ్ళు
- పరమాత్మ యొక్క పద్మముల పాద పద్మముల యందు
- భక్తియే దాని పుష్ప సుగంధం
- మోక్షమే దాని ఫలం
- నీవు దేవునివైపు ఒక అడుగు వేసినచో
- దైవం నీ వైపు పది అడుగులు వేయును
- నీ కర్తవ్యం నీవు చిత్తశుద్ధితో చేసినచో
- దైవం నీవు పొందవలసిన ఫలితం కన్న ఎక్కువే యిచ్చును
- కొండ గృహంలోనికి వెళ్లి అది పలుకలేదే అని తలంపకుము
- నీవు ధ్వని చేయి - అది ప్రతధ్వని చేయును
- ధనముతో వస్తువులను కొనగలము
- కాని మనఃశాంతిని కొనలేము
- ప్రలోభాలకు లొంగని మనస్సు ప్రశాంతంగా ఉంటుంది.

... కవితా రచన

శ్రీ స్వామి అప్పాజి భగవాన్

# గాంధీ ఆస్పత్రికి దిశ నిందితుల మృతదేహాలు

హైదరాబాద్: దిశ కేసులో నిందితుల మృతదేహాలను మహబూబ్‌నగర్ మెడికల్ కాలేజీ నుంచి హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ ప్రత్యేక అంబులెన్స్‌లో మృతదేహాలను తరలించారు. కాగా, నిందితుల మృతదేహాలను భద్రపరిచే వ్యవస్థ మెడికల్ కాలేజీలో లేదంటూ పోలీసుల దృష్టికి కాలేజీ యాజమాన్యం తీసుకువచ్చింది. దీంతో పోలీసులు విషయాన్ని హైకోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో నిందితుల మృతదేహాలను గాంధీ ఆస్పత్రిలో భద్రపరచాలంటూ హైకోర్టు ధర్మాసనం అధికారులను ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు నిందితుల మృతదేహాలను పోలీసులు హైదరాబాద్‌కు తరలించారు.

## ప్రముఖ జర్నలిస్ట్ అనుమానాస్పద మృతి



హరిద్వార్: ప్రముఖ జర్నలిస్ట్ అనుజ్ గుప్తా అనుమానాస్పద స్థితిలో చనిపోయారు. నవ్‌భారత్ పత్రికకు ఢిల్లీలో బ్యూరో చీఫ్‌గా వ్యవహరిస్తున్న అనుజ్ గుప్తా కుటుంబ సభ్యులకు కూడా చెప్పకుండా హరిద్వార్ వెళ్లారు. అర్ధరాత్రి ఆయన హోటల్ సిబ్బందికి కూడా చెప్పకుండా బయటకు వెళ్లారని సీసీటీవీ ఫుటేజ్ ద్వారా వెల్లడైంది. చివరకు అనుమానాస్పద స్థితిలో శవమై కనిపించారు. పోస్ట్‌మార్టం పూర్తయ్యాక ఆయన మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. దర్యాప్తు కొనసాగుతోంది. అనుజ్ గుప్తా మృతిపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సంతాపం వెలిబుచ్చారు.

# సోషల్ ఆడిట్‌కు నవశకం

### - లబ్దిదారుల జాబితా - జిల్లా కలెక్టర్ జె నివాస్

శ్రీకాకుళం: నవ శకం కార్యక్రమంలో భాగంగా సంక్షేమ కార్యక్రమాలకు లబ్దిదారుల గుర్తింపు దాదాపుగా పూర్తి అయిందని జిల్లా కలెక్టర్ జె నివాస్ అన్నారు. ఈ జాబితాలను గ్రామాల్లో సోషల్ ఆడిట్ నిమిత్తం ప్రదర్శించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అర్హమైన లబ్దిదారులను గుర్తించుటకు, అర్హత కలిగి ఉండి జాబితాలో లేని వారి పేర్లను చేర్చుటకు సోషల్ ఆడిట్ ప్రధానమని ఆయన అన్నారు. స్పందన కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై కలెక్టర్ సోమ వారం సమీక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్దిదారులకు అందుటకు ప్రజా సాధికార సర్వే అవసరమని, జిల్లాలో ఇంకా 1.31 లక్షల మంది ప్రజా సాధికార సర్వే (పి.ఎస్.ఎస్) చేయించుకోవలసి ఉన్నట్లు నవ శకం సర్వేలో తేలిందని అన్నారు. ప్రజా సాధికార సర్వే చేయించుకోని వారు వెంటనే చేయించుకోవాలని ఆయన కోరారు. నవ శకంలో భాగంగా వివిధ సంక్షేమ పథకాల క్రింద గుర్తించిన లబ్దిదారుల జాబితాలను పక్కాగా పరిశీలించాలని కలెక్టర్ అన్నారు. దర్జీలు, నాయీ బ్రాహ్మణులు తదితర రంగాల్లో అధికంగా దరఖాస్తులు వచ్చాయని ఆయన పేర్కొంటూ ఎక్కడా అనర్హతగల వ్యక్తులు ఉండరాదని పేర్కొన్నారు.

నవ శకం బోర్డులు : గ్రామ సచివాలయాల వద్ద నవ శకంలో పొందుపరచిన కార్యక్రమాలు, వాటి అర్హతలను తెలియజేసే బోర్డులను ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ నివాస్ చెప్పారు. దశల వారీగా అన్ని గ్రామ సచివాలయాల వద్ద నెలకొల్పడం జరుగుతుందని అన్నారు.

రాత్రి బసలు చేయాలి :

వసతి గ ృహాల్లో జిల్లా అధికారులు రాత్రి బసలు చేయాలని కలెక్టర్ అన్నారు. వసతి గ ృహ సంక్షేమ అధికారులు కూడా విధిగా వసతి గ ృహాల్లో రాత్రి బసలు చేయాలని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ - 2 ఆర్.గున్నయ్య, జిల్లా రెవెన్యూ అధికారి బలివాడ దయానిధి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి హెచ్.కూర్మారావు, డిఆర్డీఏ పిడి ఏ.కళ్యాణ చక్రవర్తి, గ ృహ నిర్మాణ సంస్థ పిడి టి.వేణుగోపాల్, జిల్లా పరిషత్ సిఇఓ జి.చక్రధర రావు, వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు కె. శ్రీధర్, పశుసంవర్ధక శాఖ జెడి ఏ.ఈశ్వర రావు, ఉద్యానవన శాఖ ఏడీలు ఆర్వివి ప్రసాద్, టివివి ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా ఎం.చెంచయ్య, ఆరోగ్య శ్రీ జిల్లా సమన్వయ అధికారి డా.కె. సాయిరాం, బిసి కార్పొరేషన్ ఇ.డి జి.రాజారావు, జిల్లా బిసి సంక్షేమ అధికారి కె. క ృత్తిక, ఎస్.సి కార్పొరేషన్ ఇడి సి.హెచ్.మహాలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆర్ఎంఓ డా బిసి హెచ్ అప్పల నాయుడు, గురుకులం జిల్లా సమన్వయ అధికారి వై. యశోదా లక్ష్మి, ఇపిడిసియల్ ఎస్.ఇ ఎం.రమేష్, ఆర్డబ్ల్యుఎస్ టి.శ్రీనివాసరావు, వంశధార ఎస్ఇ పి.రంగారావు, జలవనరుల శాఖ ఎస్ ఇ బి.రాంబాబు, ఆర్ అండ్ బి ఎస్ఇ కె. కాంతిమతి, పిఆర్ ఎస్ఇ ఎస్.రామ్మోహన్, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి బి.జె.డి.ప్రసన్నకుమార్, జిల్లా ఉపాధి కల్పన అధికారి జి.శ్రీనివాసరావు, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఎడి కె.జీవన్ బాబు, ముఖ్య ప్రణాళిక అధికారి ఎం.మోహన రావు, డిఎఫ్ఓ బి.ధనంజయ రావు, ఎల్డిఎం జివిబిడి హరి ప్రసాద్, చేనేత జౌళి శాఖ ఏడి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days విజయభాను క్లాసిఫైడ్స్ సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2560004

FINANCE
ఒన్లీ రిటైర్డ్ పెన్షనర్లకు మాత్రమే
రూ. 30వేల నుండి 3 లక్షల వరకు
విశాఖ నుండి విజయవాడ వరకు
మధ్యలో ఎక్కడైనా సరే స్పాట్ ఫైనాన్స్
(with A/c Pay) చేయబడును.
JK అసోసియేషన్ సర్వీసెస్
Govt. Reg. No. 136/2009 (నో బ్రోకర్స్)
93969 99669

LOSS OF PASSPORT
I, GUDE HARISH S/O GUDE NAGA VENKATKESWA RAO, Residing at D.No. 8-7, LAKSHMI NAGAR, PEDAGANTYADA, DEVADA, VISAKHAPATNAM, AP 530031, hereby declare that my original Passport No.T2653640, Issued on 25" JUNE, 2019 by Passport Office, Visakhapatnam, Valid upto: 24TH JUN5,2029 while I was traveling from Autonagar to Gajuwaka, Visakhapatnam by motor cycle for taking Photostat copies, I tried my level to trace, but in vain. If any one found, please contact
7702258037

LOSS OF PASSPORT
1,SRIDHARAN VALISETTI S/O PADMAVATHI VALISETTI, Residing at D.No. 53-41-48, FNO.117, BLOCK-B, MW APTS., KRM COLONY, SHIVALAYAM STREET, VISAKHAPATNAM, AP 530013, hereby declare that my original Passport No.M7878895, Issued on 9" APRIL, 2015 by Passport Office, Visakhapatnam, Valid upto: 8" APRIL, 2025 while I was traveling by bike from my house to KRM Colony Junction, Visakhapatnam for taking Photostat copies, I tried my level to trace, but in vain. If any one found, please contact
9849884936

## గంథాలయ పరిసరాల అభివృద్ధికి కృషి

దేవరాపల్లి : స్థానిక గ్రంథాలయ పరిసర ప్రాంతం అభివృద్ధికి కృషి చేసేందుకు అందరూ ముందుకు రావాలని వైకాపా నాయకులు మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కర రావు అన్నారు. శాఖ గ్రంథాలయం పరిసరాలు శుభ్రపరిచే కార్యక్రమానికి సోమవారం ఆయన శ్రీకారం చుట్టారు. గ్రామస్తుల సహకారంతో వృధాగా పిచ్చి మొక్కలతో ఉన్న సుమారు 60 సెంట్ల స్థలాన్ని శుభ్రపరచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవి ష్యత్తులో గ్రామస్తులకు అన్ని విధాల ఉపయోగం ఉండేలా అభివృద్ధి చేస్తామన్నారు. దీనికి గ్రామ పెద్దలు చేయూతను ఇవ్వాలన్నారు.

ఈ కార్యక్రమంలో వరదపురెడ్డి లలితానాయుడు, ఎల్లేటి కరుణాకర్ రావు, గొర్లి సన్యాసినాయుడు, వాలేటి నాగరాజు, మెల్లి క ృష్ణమూర్తి, వాలెంటర్లు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రుల గైర్హాజరుపై ఉప రాష్ట్రపతి ఆగ్రహం

న్యూఢిల్లీ : రాజ్యసభకు ఎంపీలు, కేంద్ర మంత్రులు గైర్హాజరవుతుండటంపై ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు తమ పేర్లపై సభకు పత్రాలు సమర్పించేందుకు నోటీసులు ఇచ్చిన తర్వాత కూడా సభకు గైర్హాజరుకావడం ఆమోదయోగ్యం కాదన్నారు. సభకు హాజరు కాలేకపోవడానికి కారణాలేమిటో తన చాంబర్‌కు వచ్చి, వివరణ ఇవ్వాలని ఆదేశించారు. కొందరు మంత్రుల పేరుపై సోమవారం దాదాపు 12 పేపర్లను సభలో ప్రవేశపెట్టేందుకు ఏర్పాట్లు జరిగాయి. కానీ వీరిలో కొందరు మంత్రులు సభకు రాలేదు. గైర్హాజరైనవారు ముందుగా రాజ్యసభ చైర్మన్ అనుమతి పొందారా? లేదా? అనేది స్పష్టంగా తెలియదు. రాజ్య సభ ప్రారంభం కాగానే మంత్రుల పేరుపై నమోదైన పేపర్స్‌ను సమర్పించాలని కోరారు. దీంతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేరు మీద లిస్ట్ అయిన పేపర్స్‌ను శ్రీపాద్ యెస్సో నాయక్ సమర్పించారు. ప్రకాశ్ జవదేకర్ తరపున బాబుల్ సుప్రియో సమర్పించారు. దీంతో రాజ్యసభ చైర్మన్ ఎం వెంకయ్య నాయుడు మంత్రులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలపై దశలవారీగా ఆందోళన

దేవరాపల్లి : ఎన్నికల ముందు హామీల వర్షం కురిపించి కేంద్ర ప్రభుత్వం నేడు వాటిని అమలు చేయడంలో నరేంద్రమోడీ విఫలమయ్యారని ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి రాజన్నదొర అన్నారు. దేవరాపల్లి లో సోమవారం మండల సిపిఐ కార్యదర్శి వేమల కన్నబాబు అధ్యక్షతన అఖిల భారత యువజన సమాఖ్య ఏ ఐ వై ఎఫ్ మాడుగుల నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఎన్నికల హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ యువజన సమైక్య సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలపై పోరాడుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ రాజు, మండల సిఐటియు మండల అధ్యక్షులు రాజు ఏ ఐ వై ఎఫ్ ఐ నాయకులు చిరంజీవి, సాయి, నాగేష్, పవన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డాక్టరేట్‌కు గురువుల వందనం

### - గురువులకు పాదాభివందనం చేసిన డాక్టర్ టైటస్

దేవరాపల్లి : అతి చిన్న వయసులో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి పలు సంస్థల నుంచి అరుదైన బిరుదులు పొందుతున్న డాక్టర్ జి టైటస్ ను తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు చేతే సన్మానించ పడ్డారు. ఇటువంటి అరుదైన అవకాశం లభించడం నా జీవితంలో ముఖ్యమైన ఘట్టం అని ఇటీవలే గౌరవ డాక్టరేట్ పొందిన టైటస్ సంతోషం వ్యక్తం చేశారు. మండలంలోని కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం శ్రీ సరస్వతి సేవా సంఘం ఆధ్వర్యంలో గురువులు అందరూ కలిసి గ్రామస్తుల సమక్షంలో జి.టైటస్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు సేవా సంఘం అధ్యక్షులు కార్యదర్శులు ఆదిరెడ్డి కన్నబాబు, ఆదిరెడ్డి చిన్నం నాయుడు, శ్రీరామ్ మూర్తి, బండారు అచ్చం నాయుడు, బండారు సింహాచలం,టైటస్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్-1 అంగన్వాడీ ఉద్యోగాల ధ్రువ పత్రాల పరిశీలన



కంచరపాలెం : ఆర్అండ్‌బి కూడలి వద్ద నున్న ఐసిడిఎస్ అర్బన్-1 పరిధిలో ఇటీవలే విడుదల చేసిన అంగన్వాడీ వర్కర్, హెల్పర్ ఉద్యోగాలకు సంబంధించి ధరఖాస్తు దారుల ధృవ పత్రాలను ఐ.సి.డి.ఎస్ అర్బన్-1 సిడిపిఓ ఎస్.పద్మవతి నేతృత్వంలో సూపర్ వైజర్లు సోమవారం పరిశీలన చేపట్టారు. ఇప్పటికే దరఖాస్తు దారుల ధ ృవ పత్రాల పరిశీలన నిమిత్తం అభ్యర్థులకు ఫోన్‌లో సమాచారం అందించామని వెల్లడించారు. అర్బన్-1 పరిధి అంగన్వాడీ ఉద్యోగాలకు సంబంధించి 476 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసినట్లు తెలియజేశారు. ఈ మేరకు అంగన్వాడీ వర్కర్‌కు సంబంధించి 3ఖాళీలకు గాను 128మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా హెల్పర్‌కు సంబంధించి 21 ఖాళీలకు గాను 348 అభ్యర్థులు దరఖాస్తు చేశారన్నారు. ప్రస్తుతం 75 శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తి చేశామని 10 వ తేది మంగళవారంతో దరఖాస్తుల పరిశీలన ముగుస్తుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు 11, 12,13వ తేదీల్లో కాల్ లెటర్లు అందజేస్తామని 14 వ తేదీన ఇంటర్వ్యూనకు హాజరుకావలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రాజేశ్వరి, స్రవంతి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వివిధ కోర్టుల్లో ఖాళీలను భర్తీ చేయాలి

### రాజ్యసభ సభ్యులు టి.సుబ్బరామిరెడ్డి



విశాఖపట్నం : న్యాయవ్యవస్థలో పాలనాపరమైన ఇబ్బందులను అధిగమించేందుకు వీలుగా వివిధ కోర్టుల్లో ఖాళీలను భర్తీ చేయాలని రాజ్యసభ సభ్యులు టి.సుబ్బరామిరెడ్డి కోరారు. కోర్టులో ఖాళీలను భర్తీ చేయాల్సిన ఆవశ్యకతను తెలియజేస్తూ సోమవారం రాజ్యసభ జీరో అవర్ లో ఈ అంశాన్ని టిఎస్సార్ లేవనెత్తారు. ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలోని కొలెజియం వివిధ హై కోర్టుల్లో న్యాయ మూర్తుల నియామకానికి వీలుగా పరిశీలించేందుకుగాను 100 పేర్లను సిఫార్సు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేశారు.

ప్రస్తుతం దిగువ కోర్టుల్లోనూ, హైకోర్టు ల్లోనూ పెద్దసంఖ్యలో ఖాళీలు ఉన్నాయని తెలిపారు.దేశంలో 25 హైకోర్టులకు 1080 న్యాయమూర్తుల పోస్టులు మంజూరు కాగా ఇందులో 414 పోస్టులు ప్రస్తు తం ఖాళీగా ఉన్నాయన్నారు. సబార్డినేట్ కోర్టుల్లో జ్యుడిషియల్ అధికారులకు సంబంధించి 22.474 పోస్టుల భర్తీకి అనుమతి ఉండగా ఇంకా 5748 జ్యుడి షియల్ అధికారుల కొరత ఉంద న్నారు. మహిళలపై అకృత్యాలు జరుగుతున్న పరిస్థితుల్లో బాధి తులు న్యాయం పొందేందుకు చాలా సమయం పడుతున్న విష యాన్ని కూడా తెలియజేశారు. ఈ నేపధ్యంలో వివిధ కోర్టుల్లో ఖాళీలను భర్తీ చేసేందుకు వీలుగా చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యంగా న్యాయశాఖా మంత్రిని టిఎస్సార్ కోరారు.సబార్డినేట్ కోర్టుల్లో ఖాళీలను భర్తీ చేసేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా సూచనలు జారీ చేయాలని కోరారు.

## ఉల్లిపాయలు ధరలు తగ్గించాలని ధర్నా చేస్తున్న టీడీపీ నాయకులు



అనంతగిరి : మండల కేంద్రంలో సోమ వారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వ ర్యంలో ఉల్లిపాయలు ధరలు తగ్గించాలని ధర్నా చేయడం జరిగింది ఉల్లిపాయలు ధరలు ఆకాశాన్నంటు తున్నాయని సామా న్యులు ఉల్లిపాయ అందని ద్రాక్షగా ఉంటుందని వ్యక్తలు అభి ప్రాయపడ్డారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన దగ్గర్నుంచి నిత్యవసర వస్తువులు ధరలు ఆకా శాన్నంటు తున్నాయని ఏ ఒక్క వస్తువు కూడా సామాన్య మానవుడు కొనుక్కునే పరిస్థితి లేకుండా చేస్తున్నాని ఉల్లి పాయల ధరలు తగ్గించాలని ఈ సంద ర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జన్ని అప్పారావు అంటిపర్తి బుచ్చిబాబు తడబరికి ఆనంద్, మాజీ ఎంపీటీసి స్వామి నాయుడు మాజీ జెడ్పిటిసి కొట్యాడ అప్పారావు పాల్గొన్నారు.

## 80లీటర్ల నాటు సారాయి స్వాధీనం

### - 3000 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం - 6గురు ముద్దాయిలపై కేసులు నమోదు



పెద్దాపురం : పెద్దాపురం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారాయి మరియు అక్రమ మద్యం అరికట్టుటకై ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్ శ్రీ వీ=ఖ దాస్ వారి ఆధ్వర్యంలో జగ్గంపేట పెద్దాపురం మండలపరిధిలో దాడులు నిర్వహించి జగ్గంపేట మండలం మల్లిసాల గ్రామపరిధిలో 20 లీటర్ ల నాటుసారాయి తో ఏలూరి ముసలయ్య అను వ్యక్తిని పట్టుకుని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించడమైనది. మరియు పెద్దాపురం మండలం జె. తిమ్మాపురం గ్రామంలో సారాయి కాపు నకు తయారైన 3000 లీటర్ల బెల్లపుఊటను 60 లీటర్ల నాటు సారాయి కను గొనడమైనది. సదరు నేరపు సొత్తుకు సంబంధించిన ముద్దాయిలు బత్తిన రమణ, పిల్లి నాగ రాజు, బత్తిన దుర్గాప్రసాద్, పాలిక త్రిమూర్తులు, బత్తిన రాంబాబు అను వ్యక్తులు పరారులో ఉన్నారు. బెల్లపుఊట ను నేరస్థలం నందే ధ్వంసపరచి మొత్తం 60లీటర్ల సారా యిని స్వాధీనపరచు కొనడమైనది. సదరు ముద్దాయి లపై కేసులు నమోదు చేయడమైనది. ఈ దాడుల్లో ఎంఆర్‌కె.దాస్, విజయకుమార్, కె.తాతారెడ్డి మరియు తదితర స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై దాడులు



### - 83 మద్యం సీసాలను పట్టుకున్న ఎస్ఐ

దేవరాపల్లి : మండలంలోని ఏ కొత్తపల్లి, కొత్తూరు ముత్యాలమ్మ పాలెం, గ్రామాలలోని అక్రమంగా నిర్వహిస్తున్న రెండు బెల్ట్ షాపులపై స్థానిక ఎస్ఐ పి. నరసింహమూర్తి సోమవారం ఆకస్మిక దాడులు జరిపారు. ముందుగా అందిన సమాచారం మేరకు బెల్ట్ షాపులపై దాడులు చేసి సుమారు పది వేల రూపాయల విలువైన 83 మద్యం బాటిళ్లను స్వాధీనపరుచుకున్నారు.

ఏ కొత్తపల్లి గ్రామానికి చెందిన లక్కరాజు వెంకట సత్యవతి వద్ద 63 మద్యం బాటిల్ లు కొత్తూరు ముత్యాలమ్మపాలెం గ్రామానికి చెందిన గంతకర్ల కన్నం నాయుడు వద్ద ఇరవై మద్యం బాటిళ్లను పట్టుకున్నారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి మద్యం బెల్టుషాపులు నిర్వహించేందుకు పాల్పడిన విక్ర యాలు జరిపిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడిలో సిబ్బంది సాయి, రాము, పాల్గొన్నారు.

## శిశువులకు దుస్తులు పంపిణీ

చీడికాడ : ప్రధానమంత్రి మాతృవందన వారోత్సవాల్లో భాగంగా సోమవారం వడ్డాదిలో స్థానిక అతిథి దేవోభవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పిహెచ్‌సి సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి కెఎం.నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గర్భిణీలు పోషక విలువులున్న ఆహారాన్ని తీసుకోవడం ద్వారానే తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం మంచిదని గర్భిణీలకు సూచించారు. ఈ సందర్భంగా అతిథి దేవో భవ సంస్థ సమకూర్చిన చిన్నారుల దుస్తులను గర్భిణీలు, బాలింతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరిపాక కామేశ్వరరావు, ఆదిలక్ష్మి, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వై. యస్.ఆర్. విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో వై.యస్.భారతి జన్మదిన వేడుకలు



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి సతిమణి, సాక్షి చైర్మన్ వై.యస్.భారతి జన్మదిన వేడుకను వై. యస్.ఆర్. స్టుడెంట్ యునియన్ ఆధ్వర్యంలో ఆంధ్ర యునివర్సిటీ వై. యస్.ఆర్. విగ్రహం వద్ద కెక్ కటింగ్ నిర్వహించి జన్మదిన వేడుకలు నిర్వహించటం జరిగింది. అనంతరం వై. యస్.ఆర్. విద్యార్థి విభాగం విశాఖజిల్లా అధ్యక్షులు బి. కాంతారావు మాట్లడుతూ వై.యస్.భారతి దేశశక్తివంతమైన మహిళల్లో ఒకరుగా, స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి కొడలు గా, జగనన్న అర్థాంగిగా, సాక్షి చైర్మన్ గా వేలాది మంది చదువు చెప్పిస్తున్న గురువుగా, సేవా కార్యక్రమలు మాతృమూర్తిగా ఇలా ఏ భాధ్యత అయినా ఎన్ని కష్టాలు ఎదురైన భూదేవి అంత సహనంతో ఓర్పుగా ఎదుర్కునే భారతమ్మకు జన్మదిన శుభాకాంక్షలు.భారతి సిమెంట్ లాంటి ఎన్నో పరిశ్రమలు స్థాపించి ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరిఎన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమములో ఏ.యు. అధ్యక్షులు బి. మోహన్, రాష్ట్ర కార్యదర్శి యం. కళ్యాణ్, విదా నాయకులు కె. సుధీర్ పాల్, సి.హెచ్ క్రాంతికిరణ్. అంబెద్కర్, రంజిత్, కె.సాయికృష్ణ, నిషేక్,రమణ, రాజేష్, నవీన్, చందు, వెంకటేష్, విజయ్, నిఖిలేష్, తరుణ్, జయసూర్య, పృధ్వి, ఆదర్స్, విజయ్, కుమార్, త్రినాథ్ మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రధమ ప్రాధాన్యతనివ్వండి

### జివియంసి స్పందనకు 173 పిర్యాదులు - జివిఎంసి కమిషనర్ డా. జి.సృజన



విశాఖపట్నం : స్పందనలో నమోదైన ఫిర్యాదుదారులను సందర్శించి ఎన్ని రోజులలో పరిష్కరిస్తారన్నది తెలియజేయాలని జివియంసి కమిషనర్ డా.జి.సృజన పేర్కొన్నారు. అదేవిధంగా ఫిర్యాదు పరిష్కారం అయిన తరువాత ఆ విషయాన్ని ఫిర్యాదు దారుకు తెలియజేయడంతోబాటు స్పందన రిజిష్టర్‌లో నమోదు చేయాలని వివరించారు. జివిఎంసి ప్రధాన కార్యా లయంలో సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి మొత్తం 173 ఫిర్యాదులు అందాయి. జివియంసి కమిషనర్ డా.జి.సృజన ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 90, ఒకటవ జోన్‌కు సంబంధించి 17, నాలుగవ జోన్‌కు సంబంధించి 7, ఐదవ జోన్‌కు సంబంధించి 52, ఆరవ జోన్‌కు సంబంధించి 7 ఫిర్యాదులందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబం ధించి 22, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 5, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 45, ఇఇ(పి.ఎల్ అండ్ సి) విభాగానికి సంబంధించి రెండు, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 22, యుసిడి విభాగానికి సంబంధించి 15, అదనపు కమిషనర్-1 కు సంబంధించి ఆరు, ఇతరులకు సంబంధించి 56 పిర్యాదులు అందాయి.

## డయల్ యువర్ కమిషనర్‌కు 30 ఫిర్యాదులు

విశాఖపట్నం : జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 30 ఫిర్యాదులు అందాయి. జివియంసి కమిషనర్ డా.జి.సృజన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి 6, రెండవ జోన్‌కు సంబంధించి 7 , మూడవ జోన్‌కు సంబంధించి 3, నాలుగవ జోన్‌కు సంబంధించి 5, ఐదవ జోన్‌కు సంబంధించి 2, ఆరవ జోన్‌కు సంబంధించి 3, ఏడవ (అనకాపల్లి) జోన్‌కు సంబంధించి ఒకటి, ఇతర ఫిర్యాదులు మూడు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

# 'కైలాసగిరి'లో జ్యూట్ వినియోగంపై అవగాహన




విశాఖపట్నం : ' నగరానికి చెందిన ప్రముఖ పర్యాటక సంస్థ డిజిటల్ వీడియోస్ మరియు విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ అధినేత ఆర్. మణి భూషణ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రముఖ పర్యాటక కేంద్రమైన కైలాసగిరి పై వారు నిర్వహిస్తున్న పర్యాటక సమాచార కేంద్రం వద్ద ప్లాస్టిక్ వినియోగంపై, ప్రత్యామ్నాయ పర్యావరణ హితమైన స్వచ్ఛమైన జ్యూట్ తో తయారైన బ్యాగులు పర్యాటకులకు అందిస్తూ పర్యావరణానికి ఎంతో హాని చేస్తున్నా ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని... జ్యూట్ బ్యాగులు మరియు ఉత్పత్తులను వాడటం ద్వారా ప్రకృతి కాపాడే దిశగా పర్యావరణానికి మేలు చేసే వీటిని వాడడం వలన వాతావరణం చాలా అందంగా ఉంటుందని ఈ ఉత్పత్తులు ప్రజ్వల వాణి సోషల్ వెల్ఫేర్ సొసైటీ వారి దివ్యాంగుల పిల్లల చేత తయారు కాబడినవి అని తెలియజేస్తూ మణి భూషణ్ వారి సృజనాత్మకతను ప్రకృతి పట్ల ఉన్న ప్రేమను ప్రోత్సహించాలని సంకల్పిస్తూ సోమవారం నుంచి కైలాసగిరిపై వచ్చే పర్యాటకులకు ఈ జ్యూట్ ఉత్పత్తులు పర్యాటకులకు ఈ జ్యూట్ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయి అని పర్యావరణాన్ని మరియు వారి యొక్క సామాజిక స్పృహను గుర్తించాలని కోరారు. పర్యాటకులకు మరియు విహారయాత్రకు వచ్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు తెలియజేస్తూ అవగాహన కల్పిస్తూ జ్యూట్ బ్యాగులు అందిం చారు. విశాఖపట్నం పర్యాటక సమాచారం కి 24 గంటల హెల్పలైన్ నెంబర్ 9848418582 గూర్చి ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా పర్యాటకులు ఎంతో హర్షం వ్యక్తం చేస్తూ మణి భూషణ్ గారు చేస్తున్న పర్యావరణ ఉద్యమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు సీతారామస్వామి, నీరజ, గుణదిత్య తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటిలో
# రజత పతకం సాధించిన విద్యార్థిని దేవి



భీమునిపట్నం : అంతర్జాతీయ స్థాయి కరాటే పోటిలో రజత పతకం సాదించిన. భీమునిపట్నం మున్సిపల్ హైస్కూల్ లో తొమ్మిదవ తరగతి చదువుతున్న దూడ.దేవిని సోమవారం భీమిలి బీజేపీ పార్టీ నాయకులు సత్తరువు.వాయునందనరావు, అంజనేయ స్వీట్స్ అదినేత రాజ్ పురోహిత్ కుమార్‌లు సన్మానించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ హెచ్.ఎం. సి.హెచ్. సింహాచలం అద్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవి ప్రతినెల కావలసిన పోషక విలువలతో కూడిన పౌష్టికా హారం అందిస్తామని అలాగే ఆమె వెళ్ళే ప్రతి ఇవెంట్ కి ప్రయాణ ఖర్చులు ఇస్తామని అలాగే ఆమె కి అవసరం మైన అన్ని సౌకర్యాలు కలిపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ హెచ్.ఎం. సి.హెచ్. సింహాచలం మాట్లాడుతూ విద్యార్థులు విద్య తో పాటు ఆటలలో కూడా రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు శ్రీను, రామకృష్ణ, బిజెపి నాయకులు రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో
# అమేయా వరల్డ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

భీమునిపట్నం : ఎస్.కె.ఎ.ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో సంగివలస దగ్గర ఉన్న అమేయా వరల్డ్ స్కూల్ కు చెందిన ఏడు గురు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇందులో కుమతి విభాగంలో ప్రణతి వి.మండవ గోల్డ్ మెడల్ కాటస్ విభాగంలో ఆర్. అంజన, ఎ.జ్ఞానేశ్వరి సిల్వర్ మెడల్, గౌతమి బ్రాంజ్ మెడల్, కాటస్, కుమతి విభాగంలో లౌక్యశబ్రాంజ్ మెడల్ గెలుపొందారు. కుమతి విభాగంలో 4వతరగతి విద్యార్థులు తపస్య బ్రాంజ్ మెడల్, స్వరూప్ రెడ్డి సిల్వర్ మెడల్ గెలు పొందారు.విద్యార్థులను డైరెక్టర్ తులసి, వి.మండవ, ప్రిన్సిపాల్ అరుణ, ఉపాధ్యా యులు అభినందించారు.



# పార్టీ బలోపేతానికి కృషి చేయండి
## -మాజీ ఎమ్మెల్యే పీలా



అనకాపల్లి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల అనుసారంగా తెలుగుదేశం పార్టీ సంస్థా గత ఎన్నికలు గ్రామ కమిటీ ఎన్నికలు సోమవారం కశింకోట శ్రీ కోదండ రామ కళ్యాణ మండపంలో పార్టీ కార్యకర్తల, నాయకుల సమక్షంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ కార్యవర్గానికి ఎన్నికలు జరుగును. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మా జీ శాసనసభ్యులు నియోజకవర్గఇంఛార్జ్ పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామ, గ్రామాన పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. పార్టీ పదవువు కోసం కాకుండా పూర్వ వైభవం తేవాలని అందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. అనంతరం జరిగినఎన్నికల్లో అధ్యక్షునిగా తాకాశి కృష్ణ, కార్యదర్శిగా పెంట కోట సత్యనారాయణ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిగా గండి దేముడు బాబు విచ్చేయగ దేశం పార్టీ నాయ కులు కాయల మురళి, వేగి గోపి, పెంటకోట రాము, ఉగ్గిన రమణ మూర్తి, మళ్లలోవ కృష్ణ, సిద్ధి రెడ్డి శ్రీను, పంచదార్ల సూరిబాబు, వేగి వెంకటరావు, పెంటకోట తాతబాబు, సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రామానుజన్ జయంతిని పురస్కరించుకుని
# జిల్లా స్థాయిలో పరీక్షలు

భీమునిపట్నం: ఈ నెల 22న గణిత శాస్త్ర నిపుణుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని జిల్లాస్థాయి గణిత శాస్త్రానికి సంబంధించిన ఆబ్జెక్టివ్ టైప్ పరీక్షలు నిర్వహిస్తు నట్టు స్థానిక ఎం.ఎన్. ఆర్ స్మారక స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె ఎస్ ఆర్ కృష్ణారావు తెలిపారు. ఈనెల 18న ఆరో తరగతి నుంచి డిగ్రీ స్థాయి విద్యా ర్థులకు వారి సిలబస్ ప్రకారం నిర్వహిస్తామని చెప్పారు.ఈ పరీక్షకు 17వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలని పూర్తి వివరాల కోసం 89885 647419 సంప్రదించాలని తెలిపారు.

# ఏపిటీఎస్ఎమ్ఎస్ ఆఫీస్ సెక్రెటరీగా కెప్టెన్ డాక్టర్ ఎన్.రామకృష్ణ ఎన్నిక



విశాఖపట్నం: ఆంధ్ర ప్రదేశ్ అండ్ తెలంగాణ సొసైటీ ఫర్ మ్యాథమెటికల్ సైన్సెస్ (APTSMS) అనే జాతీయ గణిత సంస్థకు స్థానిక ఏ వి ఎన్ కళాశాల గణిత శాస్త్ర ఆచార్యులు కెప్టెన్ డా.ఎన్.రామకృష్ణఆఫీస్ సెక్రెటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈనెల ఆరు నుంచి ఎనిమిది వరకూ తిరుపతి లో ఈ సంస్థ యొక్క 28వ కాంగ్రెస్ సమావేశాలు జరిగాయి. ఆదివారం ఎనిమిదో తేదీన జరిగిన ఎన్నికలలో కెప్టెన్ డా.ఎన్.రామకృష్ణని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ పదవీకాలం రెండు సంవత్సరాలు ఉంటుంది. ఈ సంస్థ 1986 స్థాపించ బడింది. 33 సంవత్సరాల నుంచి జాతీయస్థాయిలో గణిత శాస్త్రము పై సదస్సులు నిర్వ హించి పరిశోధనలపై ఆసక్తి పెంపొందించి ఎందరో శాస్త్రవేత్తలను తయారు చేసింది. కెప్టెన్ డా.ఎన్.రామకృష్ణ ఎప్పటి వరకు 60కి పైగా జాతీయ అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్నారు. 10 జాతీయ సదస్సులను నిర్వహించారు. వీరు రచించిన 30 పరిశోధనా పత్రా లను అంతర్జాతీయ జర్నల్స్లో ప్రచురించబడ్డాయి. వీరి పర్య వేక్షణలో ఒక విద్యార్థికి డాక్టరేట్ మరియు ముగ్గురికి ఎం.ఫిల్ అవార్డులు అందాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డి.వి.జయప్రకాష్, iqac కన్వీనర్ ఆచార్య ఎస్.శ్రీనివాస్, అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది ఆచార్య రామకృష్ణకి అభినందనలు తెలియజేశారు.

# కుష్టువ్యాధిగ్రస్తులకు దుప్పట్లు పంపిణీ అభినందనీయం
## ...ఆర్డీవో ఎస్.మల్లిబాబు



పెద్దాపురం : పేద వృద్ధులకు దుప్పట్ల పంపిణీకి దాత సహకారం అభినందనీయమని ఆర్డీవో ఎస్.మల్లిబాబు పేర్కొన్నారు. సోమ వారం ఆర్డీవో కార్యాలయంలో పెద్దాపురం పట్టణానికి చెందిన చిక్కం చంద్రశేఖర్ ఆర్థిక సహకారంతో 25 దుప్పట్లను పెద్దాపురం లెప్రసీ కాలనీలో ఉన్న కుష్టు వ్యాధిగ్రస్తులకు ఆర్డీవో ఎస్.మల్లిబాబు అందజేశారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేయడం అభినందనీయమని,మానవ సేవయే మాధవ సేవయని ప్రతీ ఒక్కరూ గుర్తించుకోవాలని అన్నారు. ఈ దుప్పట్లను అందించిన చిక్కం చంద్రశేఖర్‌ను ఆర్డీవో అభినందించారు.ఈ కార్య క్రమంలో పెద్దాపురం తహశీల్దార్ కె.పద్మావతి,ఏవో పి.చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

# మహాప్రభో తాడిగ్రామాన్ని తరలించండి

**- గ్రామాన్ని తరలించకపోతే ల్యాండ్ ఫిల్ కోసము స్థలసేకరణ జరగనివ్వం - మాజీ ఎంపీపీ మాదంశెట్టి నీలబాబు**



పరవాడ : కాలుష్యకరల్లో చిక్కికున్న తాడి గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలిం చాలనీ మాజీ ఎంపీపీ మాదంశెట్టినీలబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.సోమవారము అయన విజయభాను ప్రతినిదితో మాట్లడుతూ తాడి గ్రామాన్ని తరలించాకే ర్యాంఖీ ల్యాండ్ ఫిల్ కోసము స్థల సేకరణ జరపాలనీ లేకుంటే న్యాయ పోరాటము చేస్తామనీ నీలబాబు స్పష్టము చేశారు. ఇటీవల రాంఖీ ల్యాండ్ ఫిల్ కోసము 50ఎకరాలు కేటాయించనట్టు ప్రభు త్వము 27వ జీవో జారీచేసిందనీ తెలిపారు. ఈ స్థలం పార్మపరిశ్రమలు విడుదల చేసే వ్యర్థలును పూడ్చేందుకు కోసము తవ్వే ల్యాండ్ ఫిల్ కోసమనీతెలిపారు. ఈపార్మకంపెనీలు కాలుష్యం కారణంగా భూగర్భజలాలు కలుషితము అయి పోయాయాని త్రాగునీరు కూడా కొనుక్కునే పరిస్థితి నెలకుందనీ అయన అన్నారు.తాడి గ్రామాన్ని తరలించేందుకు ప్రభుత్వము నిర్లక్ష్యము వ్యవ హరిస్తే గ్రామస్తులు అందరూ మరో ఉద్యమానికి సన్నద్ధముగా ఉన్నారనీ తెలిపారు. ఎట్టి పరిస్థితి లోనూ ల్యాండ్ ఫిల్ కోసము స్థల సమీకరణ చేయడానికి వీలులేదు అని తేల్చి చెప్పారు.

# జోన్-4 స్పందనకు 7 వినతులు

విశాఖపట్నం : జోన్-4 కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి అర్జీదారులు వినతి పత్రాలు సమర్పిం చారు. ఉన్న వార్డులలో పలు సమస్య లపై జోనల్ కమి షనర్ పి.సింహాచలం నకు వినతి పత్రం అందించారు. వార్డుల్లో పలు సమస్యలపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



# ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలు పరిష్కరించాలి



అనకాపల్లి : పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, సర్వేజన ఐక్యవేదిక వ్యవస్థాపకులు కోరిబిల్లి పరి డిమాండ్ చేసారు. ఈమేరకు సోమవారం ఆర్డీవో జక్కుల సీతారామారావుకు వినతిపత్రం అందజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనకాపల్లి 100 పడకల ఆసుపత్రిని 250 పడకల హాస్పిటల్ గా చేయడం జరిగిందన్నారు. రోజు రోజుకి రోగుల సంఖ్య పెరిగిపోతుం దన్నారు. కాని డాక్టర్స్ ఒక్కరిని కూడా పెంచడం లేదు. దీనితో రోగులు చాలా అవస్థలు పడుతున్నారు దయచేసి వెంటనే డాక్టర్స్ ని కూడా పెంచవలసిందిగా కోరారు. గత ఆరు నెలల నుంచి హాస్పిటల్ నందు సీ.టీ స్కానింగ్ మిషన్ పనిచేయటం లేదు దీని వలన చాలామంది రోగులు ఇబ్బంది పడుతున్నారు వెంటనే దీనిపై కూడా తగు చర్య తీసుకోవాల్సిందిగా కోరారు. ఇక్కడ పని చేస్తున్నటువంటి హాస్పిటల్ సెక్యూరిటీ గార్డ్స్ సానిటేషన్ సిబ్బంది మరియు రజకులకు ఐదు ఆరు నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదు దాని వల్ల వాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారు వాళ్లకు ఇచ్చే ఐదారువేలు జీతాలు కూడా ఐదు నెలల నుంచి ఇవ్వలేక పోవడం వల్ల వారు వాళ్ల కుటుంబ సభ్యులతో చాలా ఇబ్బంది పడుతున్నారు. వెంటనే జీతాలు చెల్లించాలని విజ్ఞప్తి చేసారు. ఇక్కడ బ్లడ్ ఎక్కించే డాక్టర్ కేవలం ఒక్కరు మాత్రమే ఉన్నారు ఆయన సెలవు పెట్టిన ప్రతిసారి పేషెంట్లకు చాలా ఇబ్బంది కలుగుతుంది కావున దయచేసి మరో ఇద్దరు డాక్టర్లను నియమించాలసిందిగా కోరారు. అలాగే ఇక్కడ అంగవైకల్యం కలిగిన పేషెంట్లు వచ్చినప్పుడు వాళ్లకి వీల్ చైర్స్ , స్టచర్స్ లేక చాలా ఇబ్బంది పడుతున్నారు దయచేసి వాటిని కూడా పెంచ వలసిందిగా కోరారు. గర్భిణీ స్త్రీలకు అత్యవసరమయ్యే లో బ్లడ్ కావలసినప్పుడు మేము మా సర్వేజనా ఐక్యవేదిక సంస్థ నుంచి బ్లడ్ ఇస్తాము అని చెప్పినప్పుడు కూడా వాళ్ళని కావాలని కేజీహెచ్ కి రెఫెర్ చేసి చాలా ఇబ్బంది పెడుతున్నారని అదినిరోదించాలని కోరారు. ఇక్కడ హాస్పిటల్ లో ఉన్న సిబ్బంది చిన్న చిన్న సమస్యలు కూడా రోగులను ఇబ్బంది పెట్టి వాళ్లని కేజీహెచ్ కి పంపిస్తున్నారు. దీనిపై కూడా తగు చర్య తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ సమస్యలను ప్రజా ప్రతినిధులు అయిన ఎంపీకి మరియు ఎమ్మెల్యేకి చెప్పడం జరిగింది కానీ వాళ్లు ఈ విషయాలపై స్పందించలేదు. అల్ట్రా స్కానింగ్ మిషన్ కూడా పనిచేయడం లేదు.చిన్న పిల్లలకు సంబంధించిన డాక్టర్స్ ఎవరిని కూడా ఈ ఆసుపత్రిలో ఇంకా నియమించలేదు.మధ్యాహ్నం రెండు గంటల తర్వాత ఆసుపత్రిలో ఏ విభాగం పనిచేయదు మొత్తం శూన్యంగా అనిపిస్తుంది.జనరల్ మెడిసిన్ డాక్టర్ ఒక్కరే ఉన్నారు దయచేసి మరో ఇద్దరిని నియమించవలసిందిగా కోరు చున్నాం.రేడియో గ్రాఫర్ స్టాఫ్ కూడా ఒక్కరే ఉన్నారు వారిని కూడా మరో ఇద్దరుని నియమించాల్సినగా కోరుచున్నాము.సాయంత్రం అయ్యేసరికి గర్భిణీ స్త్రీలకు నర్సింగ్ స్టాఫ్ ద్వారానే ట్రీట్మెంట్ చేస్తున్నారు ఆ సమయంలో ఏ డాక్టరు కూడా అందుబాటులో ఉండటం లేదు.ప్రభుత్వ ఆసుపత్రి అంబులెన్సు పనిచేయటం లేదు 108 అంబులెన్స్ వచ్చేసరికి చాలా ఆలస్యం అవుతుంది దయచేసి ఈ విషయంపై కూడా తగు చర్య తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము. పాము కాటుకు సంబంధించిన పేషెంట్లను కూడా కేజీహెచ్ కు రిఫర్ చేస్తున్నారు తద్వారా ఈ అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ రిఫరల్ ఆసుపత్రి గా మారుతుంది తప్ప ప్రజలకు ఏ విధంగానూ ఉపయోగపడటం లేదు. ఈవిషయాలను ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెంచిన ఆర్‌టిసి బస్ చార్జీలను వెంటనే తగ్గించాలి: సిపిఐ డిమాండ్




గాజువాక: రాష్ట్రప్రభుత్వం పెంచిన ఆర్‌టిసి బస్ చార్జీలను తక్షణమే తగ్గించాలని గాజువాక సిపిఐ జోన్ డిమాండ్ చేసింది. సోమవారం సిపిఐ ఆద్వర్యంలో గాజువాక మెయిన్‌రోడ్డు కూడలి వద్ద రాస్తారోకో నిర్వహించింది. ఈ సంధర్బంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.జి.స్టాలిన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆర్‌టిసి బస్ చార్జీలను పెంచడం ద్వారా రాష్ట్ర ప్రజలపై రూ. 700కోట్ల రుపాయిలు భారం పడుతుందన్నారు. పెంచిన చార్జీలతో సామాన్యప్రజలు ఆర్ధిక ఇబ్బందులకు లోనవుతారని, తక్షణమే పెంచిన చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేసారు. లేని యెడల పోరాటాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సత్యన్నారాయణ, నగర కార్యవర్గ సభ్యులు కన్నయ్య, పోలయ్య, టి.సాంబమూర్తి, కనకరాజు, పి.అప్పారావు, అచ్చుతరావు, గురునాధరావు, సలీం, ఈశ్వరరావు, లక్ష్మి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తిప్పల వంశీరెడ్డి జన్మదిన వేడుకలు



గాజువాక: వైకాపా యువనాయుకుడు, విద్యాసంస్థల అధినేత, సినీ హిరో, గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి తనయుడు తిప్పల వంశీరెడ్డి జన్మదిన వేడుకలు నియోజకవర్గంలో సోమవారం అత్యంత ఘంగా జరిగాయి. అభిమానులు, పార్టీ నాయకులు, మహిళానేతలు, కార్యకర్తలు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకలలో భారీ కేక్‌ను కట్‌చేసి, మిఠాయిలను పంచి, గజమాలలతో ముంచేత్తి, వంశీరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. పేదలకు చీరలను, పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. వంశీరెడ్డి నిండునూరేళ్లు, అష్టైశ్వర్యాలతో జీవించేవిధంగా భగవంతుడు శక్తిని ప్రసాదించాలని కోరుతూ, మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

ఈ సంధర్బంగా వంశీరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సమక్షంలో జన్మదిన వేడుకలను చేసుకోవడం చాలా ఆనందంగాఉందని అన్నారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలను తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు పరదేశి, దొడ్డిరమణ, మిడియా ప్రతినిదులు రైట్‌చోయిస్ గిరి, ఐన్యూస్‌మూర్తి, ఎన్‌టివి కృష్ణ, మహిళా నేతలు పల్లా చినతల్లి, రోజారాణి, అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్క్‌లో మొలిచిన పిచ్చిమొక్కలను తొలగించండి-విష సర్పాలనుంచి రక్షించండి



గాజువాక: జీవీయంసీ 57వ వార్డు దువ్వాడ సెక్టర్-1 జెడ్‌పిపి పాఠశాల ప్రక్కనున్న పార్క్‌ప్రదేశంలో పిచ్చిమొక్కలను బాగా పెరిగిపోవడం వలన విష సర్పాలతో స్థానికులు, పాఠశాల విద్యార్థులు పలు ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే పార్క్‌ను శుభ్రపరిచి అభివృద్ధి చేయాలని జనసేన నాయకులు జాగారపు శ్రీను కోరారు.

ఈ మేరకు జీవీయంసీ జోన్-5 గాజువాక కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో దువ్వాడ ప్రజల తరుపున జనసేనపార్టీ ఆధ్వర్యంలో జోన్-5 జెడ్సీ చక్రధరరావుకు వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సందర్బంగా శ్రీను మాట్లాడుతూ పిచ్చిమొక్కలు పెరగడం వలన విష సర్పాలు అధికమయ్యాని దీనివలన ప్రమాదాలకు లోనైయ్యే పరిస్థితి నెలకొందని, దీనిపై జెడ్సీ దృష్టిపెట్టి సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. దీనిపై జెడ్సీ స్పందించారని సమస్యపరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు శ్రీను తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు త్రీనాధ్, వినోధ్, నర్సింగ్, రాజు, వెంకటేష్, దీపు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులలో అద్భుతమైన ప్రతిభ దాగివుంది : లయన్స్ గవర్నర్ ఎస్.వి.వి.

### లయన్స్ ఎలైట్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రీడా పోటీలు

కాకినాడ: దివ్యాంగులలో అద్భుతమైన సృజనాత్మక శక్తి దాగివుందని పోటీలద్వారా వాటిని తెలియపర్చడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని లయన్స్ జిల్లా గవర్నర్ ఎస్.వి.వి. సత్యన్నారాయణ (రాజమహేంద్రవరం) అన్నారు. లయన్స్ ఎలైట్ క్లబ్ మరియు ఆశ్రయ జిల్లా వికలాంగుల సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి వికలాంగుల క్రీడా పోటీలను సోమవారం ఉదయం స్థానిక ఎ.పి.ఎస్.పి క్రీడా ప్రాంగణంలో లయన్స్ జిల్లా గవర్నర్ ఎస్.వి.వి. లాంఛనంగా జెండాఊపి ప్రారంభించారు. అంతకముందు దివ్యాంగులను ఉద్దేశించి ఎస్.వి.వి. మాట్లాడుతూ దివ్యాంగులకు జిల్లా స్థాయి క్రీడాపోటీల నిర్వహణకు లయన్స్ ఎలైట్ ఆథిథ్యమం ఇవ్వడం హర్షణీయమని అంతర్జాతీయ లయన్స్ వేదికపై వారి ప్రతిభను ప్రదర్శించుకోవడానికి చక్కటి అవకాశం కలుగుతుందన్నారు. వారిలో ఆత్మస్థైర్యంతోపాటు సృజనాత్మకత, మనోధైర్యం వేటిలోను తాము తక్కువకాదన్న విషయాన్ని పోటీలద్వారా ప్రదర్శించుకుంటూ తమ ప్రతిభను సమాజానికి చాటిచెబుతారని అన్నారు. లయన్స్ జిల్లాలోవున్న సుమారు 68 క్లబ్బులద్వారా నిత్యము సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు గత ఐదుమాసాలకాలంలో రెండు లక్షలమందికి పైగా సేవాకార్యక్రమాలను అందించడం జరిగిందని చెప్పారు. లయన్స్ వంటి సేవా సంస్థద్వారా అన్నివర్గాలప్రజలకు సేవలు అందిస్తు వారికి ఆసరాగా ఉండడమే తమ లక్ష్యమన్నారు. లయన్స్ ఎలైట్ క్లబ్ అధ్యక్షులు ఎన్. సత్తిరెడ్డి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన దివ్యాంగుల జిల్లాస్థాయి క్రీడాపోటీలను నిర్వహించేందుకు తమ క్లబ్ కార్యవర్గం ఆమోదం తెలుపడం హర్షింప దగ్గవిషయమని క్లబ్ వ్యవస్థాపకులు ముంజులూరి విశ్వేశ్వరరావు స్వీయ పర్యవేక్షనలో క్రీడా పోటీలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఆశ్రయ జిల్లా వికలాంగుల సమాఖ్య అధ్యక్షులు పి. సురేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలు నిర్వహించడం ఇది 6వసారని దీనికి ఆథిథ్యం ఇవ్వడానికి లయన్స్ ఎలైట్ క్లబ్ ముందుకురావడం తమకు ఎంతో ఆనందాన్ని కలుగజేసిందని చెప్పారు. కాకినాడ సి.పోర్ట్స్ లిమిటెడ్ ప్రధాన స్పాన్సర్‌గా ఉండడమేకాక నగరంలో ఉన్న వివిధ దివ్యాంగుల పాఠశాలలనుండి విద్యార్థిని విద్యార్థులు భారీ సంఖ్యలో పోటీకి రావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏపి.ఎస్.పి చీఫ్ కమాండెంట్ బి. శ్రీరామ మూర్తి, దివ్యాంగుల విభాగ జిల్లా అసిస్టెంట్ డైరక్టర్ వి. కామరాజు, కాకినాడ సిపోర్ట్స్ జనరల్ మేనేజర్ కెప్టెన్ జాకోబ్ సత్యరాజు (ఆపరేషన్స్) లయన్స్ రీజనల్ చైర్‌పర్సన్ రామ చంద్రరావు, లయన్స్ ఎలైట్ సభ్యులు బడే గోవిందరావు, శ్రీరామ మూర్తి, చల్ల నిరంజన్, సాయి, మాండలిక వెంకట శాస్త్రి, ఉమామనోవి కాస కేంద్ర డైరక్టర్ ఎస్.వి.రెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

## జింక్ నుంచి మింది రహదారి నిర్మాణం చేపట్టాలని వినతి



సింధియా/ములగాడ: జింక్ ప్రధాన ద్వారం నుంచి మింది వైపు వెళ్ళే రహదారి పూర్తిగా శిధిలమైపోయిందని, దీనివలన రాకపోకలు సాగిస్తున్న బాటసారులకు, వాహనదారులకు చాలా ఇబ్బందిగా ఉందని, దీనివలన ప్రమాదాల బారిన పడుతున్నారని, రహదారిని నిర్మించి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఇంటక్ నాయకులు భోగవిల్లి నాగభూషణం అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్‌ను తన నివాసంలో కలిసి వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సంధర్భంగా భూషణం మాట్లాడుతూ రహదారి పూర్తిగా శిధిలమైపోయిందని, రాత్రిపూట వెళ్ళేవాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని, సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేకి వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని, ఎమ్మెల్యే అమర్నాధ్ సానుకూలంగా స్పందించారని సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపినట్లు భూషణం తెలిపారు.

## అరెస్టుకు వ్యతిరేకంగా ఎంఆర్‌పీఎస్ నిరసనగా

కాకినాడ: గుంటూరు జిల్లా ఓబులనాయుడుపాలెంలో నవ్యాంధ్రా చర్మకార్మికుల కాలనీవాసులను రాత్రికి రాత్రే ఖాళీచేయించడాన్ని నిరసిస్తూ తూర్పుగోదావరి జిల్లా నవ్యాంధ్రా ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు డోకుబుర్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట హోంమంత్రి పోలీసు బలగాలతో చర్మకారుల కాలనినీ ధ్వంసం చేయించడం అన్యాయమని ఖండించిన నవ్యాంధ్రా ఎంఆర్‌పీఎస్ రాష్ట అధ్యక్షులు పరిసపోగు శ్రీనివాసరావు మాదిగను అరెస్టు చేయడం దారుణమన్నారు.అరెస్టు అయిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.కార్కర్తలపై అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలన్నారు.

## వాసుపల్లి గంగాధర్‌సాయికి ఇన్‌స్పైర్ సైన్స్ అవార్డు




సింధియా/ములగాడ: శ్రీహరిపురంప్రాంతంలో స్వామి వివేకానంద ఉన్నత పాఠశాలలో 9వతరగతి చదువుతున్న వాసుపల్లి గంగాధర్‌సాయికి ఇన్‌స్పైర్ సైన్స్ అవార్డు దక్కింది. సైన్స్‌లో సోలార్ విద్యుత్‌కు సంబందించి గంగధరసాయి చేసిన ప్రయోజనాత్మక ప్రోజెక్ట్‌కు ప్రభుత్వం ఎంపిక చేసిందని, ఇందుకుగాను ప్రభుత్వం అవార్డు గ్రహీతైన గంగధరసాయి బ్యాంకుఖాతాకు రూ. 10వేలు అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాద్యాయులు మురళి తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే ఇన్‌స్పైర్ అవార్డ్‌కు ఈ ఏడాది గంగాధర్ సాయి ఎంపిక కావడం పట్ల పాఠశాల సిబ్బంది, ఉపాద్యాయులు, తల్లిదండ్రులు, స్నేహితులు, తోటి విద్యార్థులు, పారిశ్రామికప్రాంత శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేసారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల ప్రధానోపాద్యా యులు మురళి మాట్లాడుతూ తమ పాఠశాల తరుపున పాల్గొన్న గంగధరసాయికి ఇన్‌స్పైర్ సైన్స్ అవార్డుకు ఎంపికకావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. విధ్యార్థులలో స్ఫూర్తిని నింపేందుకు భారత ప్రభుత్వం ఇన్‌స్పైర్ సైన్స్ అవార్డులను నెలకొల్పిందన్నారు. సైన్స్, సమాజ సంబంధిత వర్తింపులో మార్గం చెయ్యబడిన ఒక మిలియన్ వాస్తివిక ఆలోచనలు అంశాలను లక్ష్యంగా చేసుకొని శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సమాజానికి సంబందించిన అవసరాలు, నూతన ఆలోచనలతో బడి పిల్లల్లో ఉత్తేజాన్ని పెంపోందించడమే ఈ ఇన్‌స్పైర్‌సైన్స్ అవార్డుల ముఖ్యోద్దేశమని తెలిపారు. గంగధరసాయితో పాటు కొక్కెరపాటి ఆదర్శ్‌వర్మ, సింహగిరి శ్రీహరిసత్యసాయి, తాచుపల్లి ధనరాజ్, మందపవన్‌కుమార్ లకు కూడా ఈ అవార్డులను లభించినట్లు మురళి తెలిపారు.

## జర్నలిస్టు పాటకి దాసరి ఆత్మీయ పురస్కారం



అమలాపురం : జర్నలిస్టు ఇతివృత్తంతో తీసిన నిజమ్-జర్నలిజం అనే షార్ట్‌ఫిల్మ్‌లోని "సిఎం పిఎం ఎవరైనా గానీ" అనే జర్నలిస్టు పాటకి "దాసరి" ఆత్మీయ పురస్కారం ఇటీవల విశాఖపట్నంలో జరిగిన ఒక కార్యక్రమం లో అందినట్లు నిజమ్-జర్నలిజం షార్ట్‌ఫిల్మ్ దర్శకుడు శ్రీనివాస్ సూర్య తెలిపారు. విశాఖ కళారత్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో సేవలందించిన వారిని దాసరి ఆత్మీయ పురస్కారంతో గౌరవించారు. ఇందులో ప్రధానంగా నేటి కాలంలో జర్నలిస్టుల పాత్ర ఎలాంటిదో తెలుపుతూ షార్ట్‌ఫిల్మ్‌ని చిత్రీకరించడమే కాకుండా ఒక సిఎంనైనా.. పిఎంనైనా నిగ్గదీసి అడిగే సత్తా జర్నలిస్టుకి ఉందని తెలుపుతూ సమసమాజ స్థాపనలో వారి పాత్ర కీలకమని చాటుతూ రాసిన జర్నలిస్టు పాటకి ఈ గౌరవం దక్కిందని ఈ సందర్భంగా తెలుపుతూ ఈ షార్ట్‌ఫిల్మ్ నిర్మాణంలో తనకు సహకరించిన ప్రతీ ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దాసరి ఆత్మీయ పురస్కారం అందుకున్న శ్రీనివాస్ సూర్యను సంగీత దర్శకుడు విజయ్ ప్రకాష్, దాసరి సూర్యప్రకాష్ రావు, కంచిపల్లి అబ్బులు, నూకల షణ్ముఖరావు, మట్టా గోవిందరావు, బండి సమాధాన్ పాల్, రాజులపూడి చంద్రశేఖర్, శ్రీధర్, విజయ్ భాస్కర్ మరియు స్థానిక విలేఖరులు అభినందించారు.

## దివ్యాంగులలో అద్భుతమైన ప్రతిభ దాగివుంది : లయన్స్ గవర్నర్ ఎస్.వి.వి.

కాకినాడ : దివ్యాంగులలో అద్భుతమైన సృజనాత్మక శక్తి దాగివుందని పోటీలద్వారా వాటిని తెలియపర్చడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని లయన్స్ జిల్లా గవర్నర్ ఎస్.వి.వి. సత్యన్నారాయణ (రాజమహేంద్రవరం) అన్నారు. లయన్స్ ఎలైట్ క్లబ్ మరియు ఆశ్రయ జిల్లా వికలాంగుల సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి వికలాంగుల క్రీడా పోటీలను సోమవారం ఉదయం స్థానిక ఎ.పి.ఎస్.పి క్రీడా ప్రాంగణంలో లయన్స్ జిల్లా గవర్నర్ ఎస్.వి.వి. లాంఛనంగా జెండాఊపి ప్రారంభించారు. అంతకముందు దివ్యాంగులను ఉద్దేశించి ఎస్.వి.వి. మాట్లాడుతూ దివ్యాంగులకు జిల్లా స్థాయి క్రీడాపోటీల నిర్వహణకు లయన్స్ ఎలైట్ ఆథిథ్యమం ఇవ్వడం హర్షణీయమని అంతర్జాతీయ లయన్స్ వేదికపై వారి ప్రతిభను ప్రదర్శించుకోవడానికి చక్కటి అవకాశం కలుగుతుందన్నారు. వారిలో ఆత్మస్థైర్యంతోపాటు సృజనాత్మకత, మనోధైర్యం వేటిలోను తాము తక్కువకాదన్న విషయాన్ని పోటీలద్వారా ప్రదర్శించుకుంటూ తమ ప్రతిభను సమాజానికి చాటిచెబుతారని అన్నారు. లయన్స్ జిల్లాలోవున్న సుమారు 68 క్లబ్బులద్వారా నిత్యము సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు గత ఐదుమాసాలకాలంలో రెండు లక్షలమందికి పైగా సేవాకార్యక్రమాలను అందించడం జరిగిందని చెప్పారు. లయన్స్ వంటి సేవా సంస్థద్వారా అన్నివర్గాలప్రజలకు సేవలు అందిస్తు వారికి ఆసరాగా ఉండడమే తమ లక్ష్యమన్నారు. లయన్స్ ఎలైట్ క్లబ్ అధ్యక్షులు ఎన్. సత్తిరెడ్డి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన దివ్యాంగుల జిల్లాస్థాయి క్రీడాపోటీలను నిర్వహించేందుకు తమ క్లబ్ కార్యవర్గం ఆమోదం తెలుపడం హర్షింప దగ్గవిషయమని క్లబ్ వ్యవస్థాపకులు ముంజులూరి విశ్వేశ్వరరావు స్వీయ పర్యవేక్షనలో క్రీడా పోటీలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఆశ్రయ జిల్లా వికలాంగుల సమాఖ్య అధ్యక్షులు పి. సురేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలు నిర్వహించడం ఇది 6వసారని దీనికి ఆథిథ్యం ఇవ్వడానికి లయన్స్ ఎలైట్ క్లబ్ ముందుకురావడం తమకు ఎంతో ఆనందాన్ని కలుగజేసిందని చెప్పారు. కాకినాడ సి.పోర్ట్స్ లిమిటెడ్ ప్రధాన స్పాన్సర్‌గా ఉండడమేకాక నగరంలో ఉన్న వివిధ దివ్యాంగుల పాఠశాలలనుండి విద్యార్థిని విద్యార్థులు భారీ సంఖ్యలో పోటీకి రావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏపి.ఎస్.పి చీఫ్ కమాండెంట్ శ్రీరామ మూర్తి, చల్ల నిరంజన్, సాయి, మాండలిక వెంకట శాస్త్రి, ఉమామనోవికాస కేంద్ర డైరక్టర్ ఎస్.వి.రెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని విరమించుకోవాలి



అమలాపురం: వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఆర్టీసీ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని తక్షణమే విరమించుకోవాలని బీజేపీ రాష్ట్ర ఓసిబి మోర్చా ఉపాధ్యక్షులు సంసాని వెంకట రత్నకుమార్ డిమాండ్ చేసారు. ఆర్టీసీ ఛార్జీలను పెంచుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అమలాపురంలో భారతీయ జనతా పార్టీ నాయకులు అమలాపురం ఎపిఎస్ ఆర్‌టిసి డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమం బీజేపీ రాష్ట్ర ఓసిబి మోర్చా ఉపాధ్యక్షులు సంసాని వెంకట రత్నకుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి ఆర్టీసీ ఛార్జీలను పెంచుతూ తీసుకున్న నిర్ణయం పేదలపై భారం పడుతుందని, కనుక తక్షణమే ప్రభుత్వం తమ నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేసారు. ఎన్నికల ముందు పాదయాత్రలో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదలపై నయా పైసా భారం మోపమని చెప్పి, ఇచ్చిన మాట తప్పారని ఆరోపించారు. సాధ్యం కాని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని ఆర్ధిక అత్యవసర పరిస్థితి సిఎం జగన్ తీసుకువెళుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మజ్దూర్ సెల్ ప్రధాన కార్యదర్శి ఆకుల వీరబాబు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగా రాజేంద్రకుమార్, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి గనిశెట్టి అరవింద్‌కుమార్, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాటా బాలయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు అరిగెల పుల్లయ్యనాయుడు(నాని), సలాది నాగేశ్వరరావు, అయ్యల భాస్కరరావు, కుడుపూడి హరి తదితరులు పాల్గొన్నారు.

## ఆలిండియా కరాటే పోటీలకు ఎంపికైన ఆదిత్య కళాశాల విద్యార్థి

కాకినాడ: స్థానిక ఆదిత్య పీ.జి కళాశాలలో ఎమ్.ఎస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కె.వర్షిత్ వర్మ ఆలిండియా అంతర విశ్వవిద్యాలయాల కరాటే పోటీలకు ఎంపికైనట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.ఎల్.నాయుడు తెలియజేశారు.

రాజమహేంద్రవరంలోగల ఆదికవి నన్నయ యూనివర్శిటీలో అంతర కళాశాలల కరాటే పోటీలు జరిగాయి. ఈ పోటీలలో ఆదిత్య డిగ్రీ కళాశాలలో మ్.ఎస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కె.వర్షిత్ వర్మ వ్యక్తిగత కట పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరచి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించడమే కాకుండా తమిళనాడులోగల సత్యభామ యూనివర్శిటీలో జనవరి 8 నుండి 13 వరకు జరగనున్న ఆలిండియా అంతర విశ్వవిద్యాలయాల కరాటే పోటీలకు ఆదికవి నన్నయ యూనివర్శిటీ తరపున ఆడనున్నట్లు యూనివర్శిటీ క్రీడాధికారులు తెలియజేసారు. ఆలిండియా పోటీలకు ఎంపికైన కె.వర్షిత్ వర్మను అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.ఎల్.నాయుడు అభినందించి మాట్లాడుతూ ఆలిండియా అంతర విశ్వవిద్యాలయాల పోటీలో చక్కని ప్రతిభ కనబరిచి ఆదికవి విశ్వవిద్యాలయానికి, ఆదిత్య కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఉపయోగపడతాయని, ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు విద్యా సాంస్కృతిక అంశాలతో పాటు క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

## మానవ హక్కుల వేదిక మహాసభల పోస్టర్ విడుదల



అమలాపురం: రాజ్యాంగ సంస్థలను విధ్వంసం చేసి ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్న ప్రభుత్వాల తీరును అర్థం చేసుకోవడానికి అమలాపురం లోని క్షత్రియ కళ్యాణ మండపంలో ఈ నెల 14, 15 తేదీల్లో జరగనున్న మానవ హక్కుల వేదిక (హెచ్‌ఆర్‌ఎఫ్) తెలుగు రాష్ట్రాల ఎనిమిదో మహాసభలకు అందరూ రావాలని వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించి మానవ హక్కుల వేదిక ప్రచురించిన పోస్టర్‌ను స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో సోమవారం వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఆర్‌ఎఫ్ రాష్ట కార్యదర్శి యేడిద రాజేష్ మాట్లాడుతూ, ప్రభుత్వాల బాధ్యతారాహిత్యాన్ని ప్రశ్నించేందుకు, ప్రభుత్వాల చేత ప్రజల సమస్యలను పరిష్కరింపచేసుకునేందుకు, పలు అంశాలపై ప్రజల అవగాహనను పెంచేందుకు మానవ హక్కుల వేదిక ఇరవయ్యేళ్ళుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో కృషి చేస్తుందని చెప్పారు. ఈ నేపథ్యంలో నిర్వహిస్తున్న మహాసభల్లో, అయోధ్య తీర్పు - హిందూత్వ రాజకీయాలుబీ ఒక హక్కుగా భిన్న లైంగికతబీ మీడియా - కశ్మీర్‌బీ వైకల్యం గల వ్యక్తుల హక్కులు అనే నాలుగు అంశాలపై ప్రొఫెసర్ అపూర్వానంద్, ఇ.మనోహర్, ప్రవీణ్ దొంతి, ఎం.పవన్ కుమార్ ప్రసంగిస్తారని తెలిపారు. అలాగే 14వ తేదీ సాయంత్రం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జరిగే బహిరంగ సభను కూడా విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక నాయకులు ముత్యాల శ్రీనివాస్, నామాడి శ్రీధర్, దారా నాగేశ్వరరావు, చుట్టుగుల్ల నరసింహారావు, పౌర హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమలదాసు బాబూరావు, దళిత బహుజన మహిళా శక్తి జాతీయ కన్వీనర్ కొంకి రాజామణి, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు పెయ్యల పరశురాముడు, జన కళ్యాణి వెల్ఫేర్ సొసైటీ నాయకులు జి.శ్రీను, ఎమ్.వెంకటలక్ష్మి ప్రభృతులు పాల్గొన్నారు.

# గీతం ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ లెర్నింగ్ సెంటర్

- శస్త్ర చికిత్స మార్పులపై అవగాహనకల్పించుకోవాలి
- రోగులకు పూర్తి సేవాభావంతో వైద్యసేవలందించాలి
- జిమ్సర్ ప్రో-వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ సి.వి.రావు




సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రిసెర్చి (జిమ్సర్) ఆసుపత్రిలో త్వరలో ఆర్థోపెడిక్ లెర్నింగ్ సెంటర్‌ను నెలకొల్పనున్నట్లు ప్రో-వైస్‌ఛాన్స్‌లర్ డాక్టర్ సి.వి.రావు వెల్లడించారు. జిమ్సర్ నిరంతర విద్యా విభాగం ఆధ్వర్యంలో విదేశీ నిపుణుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ''ఆర్థోప్లాస్టీ'' అవగాహనా తరగతులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలో నైపుణ్యానికి భారతీయ వైద్యులు విదేశాలకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా ప్రవాస భారతీయుల సహకారంలో గీతం శిక్షణా కేంద్రాన్ని జాతీయ స్థాయిలో నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. శస్త్రచికిత్సలో వస్తున్న మార్పులపై వైద్యులు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ఆర్థోపెడిక్ సర్జన్స్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు డాక్టర్ సి.సతీష్‌కుమార్ మాట్లాడుతూ కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్సలలో ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలు శరవేగంతో దూసుకుపోతున్నాయన్నారు. ఒక్క విశాఖ నంగరంలోనే గీతం ఆసుపత్రి వంటి చోట్ల 10 నుంచి 15 శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. జిమ్సర్ ఆసుపత్రి ఆర్థోపెడిక్ విభాగం అధిపతి డాక్టర్ జి.రాజశేఖర్ రావు మాట్లాడుతూ ఇతర దేశాలలో 24 లక్షల రూపాయల వ్యయం అయ్యే కీళ్ళ మార్పిడి శస్త్రచికిత్సలు గీతం ఆసుపత్రిలో కేవలం రూ. 75 వేలకే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎక్కువ కేసులు విజయవంతం కావడంలో గీతం ఆసపత్రికి వస్తున్న రోగుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. పూర్తి సేవాభావంలో కీళ్ళ మార్పిడి ఇతర శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

జిమ్సర్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.శ్యామప్రసాద్ మాట్లాడుతూ నవజీవన్ పథకం ద్వారా సీనియర్ సిటిజన్‌లలో కీళ్ళ సమస్యలు, కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు.

జిమ్సర్ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ దుర్గాప్రసాద్, విదేశీ ఆర్థోపెడిక్ నిపుణుడు డాక్టర్ అరెన్ మార్టిన్ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా తీర్థం పుచ్చుకున్న రంగరాజు



తాడేపల్లి: ప్రముఖ పారిశ్రామికవేత్త గోకరాజు రంగరాజు సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో రంగరాజుతో పాటు మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు సోదరులు రామరాజు, నరసింహ రాజు కూడా పార్టీలో చేరారు.

అనంతరం రంగరాజు మీడియాతో మాట్లాడుతూ... వైఎస్ జగన్ పాలన అద్భుతంగా ఉంది. ఆయన నాయకత్వంలో పని చేయడం అదృష్టం. ఈ పార్టీలో నేను కొత్తవాడిని అనుకోవడం లేదు. వైఎస్సార్ సీపీలో అందరూ మా వాళ్లే ఉన్నారు. పార్టీ పిలుపు మేరకు వైఎస్సార్ సీపీలో చేరాను అని తెలిపారు.

# భారత్‌లో పేదరికం గణనీయంగా తగ్గింది

## యూఎన్‌డీపీ ఇండియా స్థానిక ప్రతినిధి శోకో నోడా

న్యూఢిల్లీ : ఐక్యరాజ్యసమితి మానవాభివృద్ధి సూచికలో ఈ ఏడాది భారత్ ర్యాంక్ స్వల్పంగా మెరుగుపడింది. గత ఏడాది మానవాభివృద్ధి సూచికలో 189 దేశాలకు గాను 130వ స్థానంలో నిలిచిన భారత్ ఈ ఏడాది ఒక స్థానం మెరుగపడి 129వ స్థానానికి చేరింది. 2005-06 నుంచి 2015-16 మధ్యలో భారత్‌లో 27 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని యూఎన్‌డీపీ ఇండియా స్థానిక ప్రతినిధి శోకో నోడా చెప్పారు. మూడు దశాబ్ధాలుగా భారత్‌లో చోటుచేసుకుంటున్న వేగవంతమైన అభివృద్ధితో భారత్‌లో పేదరికం గణనీయంగా తగ్గిందని, జీవనకాలం పెరగడంతో పాటు మెరుగైన విద్య, వైద్యం అందుబాటులోకి వచ్చాయని ఆమె పేర్కొన్నారు. 1990 నుంచి 2018 మధ్యలో దక్షిణాసియా ప్రాంతం 46 శాతం మేర సత్వర వృద్ధి సాధించిందని ఆ తర్వాత తూర్పు ఆసియా, పసిఫిక్ ప్రాంతాలు 43 శాతం వృద్ధిని సాధించాయని తెలిపారు.

# వచ్చే నెలలో మెగా డీఎస్సీ

అమరావతి : వచ్చే నెలలో మెగా డీఎస్సీ పరీక్ష నిర్వహిస్తామని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. 7,900 టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించారు. ప్రతీ ఏటా జనవరిలో ప్రభుత్వంలోని అన్ని శాఖల ఖాళీలను భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ప్రశ్నలకు మంత్రి సురేష్ సమాధానమిచ్చారు. ఈ క్రమంలో సురేష్ మాట్లాడుతూ... ప్రతీ ఏడాది జనవరిలో అన్ని శాఖల ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. అదే విధంగా పేదలందరికీ ఇంగ్లీషు మీడియంలో విద్య అందించేలా తమ ప్రభుత్వం విద్యాసంస్కరణలు చేపట్టిందని సభకు తెలిపారు.

గొప్ప నిర్ణయం..

పేద విద్యార్థులకు ఇంగ్లీషు విద్యను అందించడమే లక్ష్యం. టీడీపీ హయాంలో భాషా పండితులను విస్మరించారు. అయితే మా ప్రభుత్వం విద్యా శాఖలో భాషా పండితులకు పదోన్నతులు కల్పించింది.

# ఏయూకు విచ్చేసిన ఇన్‌కంటాక్స్ కమీషనర్

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో భేటీ



ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ఇన్‌కంటాక్స్ కమీషనర్ టి.ఎస్.ఎన్ మూర్తి సోమవారం మద్యాహ్నం సందర్శించారు. వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో ఆత్మీయ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. అనంతరం వర్సిటీని సందర్శించిన టి.ఎస్.ఎన్ మూర్తిని వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సత్కరించారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రుచులకు, పరిశుభ్రతకు పేరెన్నిక సుబ్బయ్య హొటల్

## ముఖ్య అతిధి వీఎంఆర్‌డిఎ చైర్మన్ ద్రోణంరాజు



విశాఖ సిటీః రుచులకు, పరిశుభ్రతకు పేరెన్నికగన్నది కాకినాడ వారి సుబ్బయ్య హొటల్ అని వీఎంఆర్‌డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం నగరంలో ద్వారకానగర్ 5వ లైన్‌లో కాకినాడ వారి సుబ్బయ్య హొటల్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. విశాఖ నగరం భోజన ప్రియులకు, రుచికరమైన వంటకాలకు, పరిశుభ్రతకు ంనగర వాసులు అధిక ప్రాధాన్యతనిస్తారన్నారు. నూతనంగా ప్రారంభమైన మీ హొటల్ అతి త్వరలోనే ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర హొటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ కాకినాడలో పేరెన్నికగన్న సుబ్బయ్య హొటల్‌ను అధునాతన వసతులతో అన్ని రుచికరమైన వంటలతో నగరంలో ప్రారంభించడం సంతోషకరమైన విషయమని అన్నారు. సుబ్బయ్య హొటల్ అధినేత సుబ్బయ్య కుమారుడు శ్రీనివాస్ మాట్లాడుతూ భోజన ప్రియుల ఆదరాభిమానాలతో తాము ఈ స్థాయికి చేరుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఎన్ రాజు, వి. రాధాకృష్ణ, రమేష్, విశాఖ ఇన్‌ఛార్జ్ రమేష్, అధిక సంఖ్యలో హొటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలను నివారించేందుకు వాణిజ్య సముదాయాలకు పటిష్ట భద్రత కల్పించండి

## జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం: ఢిల్లీలో జరిగిన అగ్ని ప్రమాద ఘటన నేపధ్యంలో విశాఖ నగరంలోని అన్ని వాణిజ్య సముదాయాలకు తక్షణమే పూర్తి స్థాయిలో భద్రత ఏర్పాట్లు చేపట్టాలని జివియంసి కమిషనర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు. సోమవారం స్పందన కార్యక్రమం అనంతరం విభాగాధిపతులతో జివియంసి సమావేశ మందిరంలో కమిషనర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్ని వాణిజ్య సముదాయాలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. 18 మీటర్ల కంటేతక్కువ ఎత్తు వున్న అన్ని రెసిడెన్షియల్ బిల్డింగ్స్ నందు మరియు 15 మీటర్ల కంటే తక్కువ ఎత్తు ఉన్న అన్ని వాణిజ్య సముదాయాల యందు (ఎడ్యూకేషనల్, ఇనిస్టిట్యూషనల్, అసెంబ్లీ, బిజినెస్, ఇండస్ట్రియల్, స్టోరేజ్ మరియు ప్రమాదకర ప్రాంగణాలలో) అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతి వాణిజ్య భవనాలలో అగ్నిమాపక యంత్రాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎన్.బి.సి 2016 (నేషనల్ బిల్డింగ్ కోడ్) ప్రకారం సంబంధిత బిల్డింగుల సేఫ్టీ మెజర్ కలిగి ఉండాలన్నారు. జివియంసి నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ అనుమతి పొంది ఉండాలన్నారు. అనుమతి పొందని సదరు వాణిజ్య భవనాలపై ఎ.పి ఫైర్ సర్వీస్ యాక్ట్ 1999 మరియు ఎ.పి ఫైర్ అండ్ ఎమర్జెన్సీ ఆపరేషన్స్ ఫీ రూల్స్ 2006 ప్రకారం చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు. అగ్నిమాపక రక్షణ ఎక్విప్‌మెంట్ లేని భవనాలు గుర్తించి తక్షణమే నోటీసులు జారీచేయాలని అందరు అసిస్టెంట్ సిటీప్లానర్లను అదేశించారు. రెండు రోజులలో తనకు నివేదిక సమర్పించాలన్నారు. జివియంసికి ఫైర్ ప్రివెన్షన్ విభాగం ఉందని ఈ విషయమై ఏమైనా సందేహాలు నివృత్తికై రీజినల్ ఫైర్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డిని 9177504442 నంబరులో సంప్రదించాలన్నారు.

అనంతరం కమిషనర్ మాట్లాడుతూ సిటీలో ఖాళీగా ఉన్న ప్రదేశాలను గుర్తించి గ్రీన్ స్పెస్ గా మార్చుటకు, ఒక ఎకరం పై నున్న ఖాళీ స్థలాలలో పార్కులను ఏర్పాటు చేయుటకు అందులో కావలసిన సదుపాయాలు కల్పించుటకు నివేదికను సిద్దం చేయమని అసిస్టెంట్ డైరక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎమ్ దామోదర్‌ను ఆదేశించారు. అలాగే పాట్ హోల్స్ రీస్టోరేషన్ ఈ నెల 15 వ తేది నాటికి పూర్తి చేయాలన్నారు. అలాగే ప్రస్తుతం నడపబడుతున్న స్కూల్స్ యందు అంగన్‌వాడీ సెంటర్లను ఏర్పాటు చేయవద్దని ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కమిషనర్లు ఆర్.సోమన్నారాయణ, వి.సన్యాసిరావు, జాయింట్ డైరక్టర్ జి.సత్యనారాయణ, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు, చీఫ్ సిటీప్లానర్ డి.విద్యుల్లత తదితరులు పాల్గోన్నారు.


# అనకాపల్లిలో 11న సౌత్ సెంట్రల్ షాపింగ్ మాల్ ప్రారంభం

## ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న ప్రముఖనటి కాజల్




అనకాపల్లి. : పట్టణంలో మెయిన్ రోడ్‌లో గల సౌత్ సెంట్రల్ షాపింగ్ మాల్‌ను ఈ నెల 11న ప్రారంభించినట్లు షాపింగ్ మాల్ యండీ మామిడి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన బిల్డింగ్ యజమాని పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ కొణతాల జగన్నాధరావు నాయుడు (జగన్‌తో) కలసి షాపింగ్‌మాల్ సెల్లార్‌లో విలేక రుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మాల్ అధినేత వెంకటేశ్వరరావు మాట్లాడుతూ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ప్రముఖ సినీ నటి కాజల్ అగర్వాల్ ముఖ్య అతిధిగా విచ్చేయనున్నారని తెలిపారు. స్థానిక సత్యనారాయణ ధియేటర్ దరి మెయిన్ రోడ్డులో ప్రారంభం కానున్న ఈ షాపింగ్ మాల్ 5 ఫ్లోర్స్‌తో నిర్మాణం జరిగిందన్నారు. ఈ షాపింగ్‌మాల్ ఏర్పాటు ద్వారా 300 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ఈ షాపింగ్ మాల్‌లో ఎలాంటి భాగస్వామ్యానికి తావు లేకుండా స్వతం త్రంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనకాపల్లితో తనకున్న పరిచయాలను గుర్తు చేసారు. ఈ షాపింగ్ మాల్ ఏర్పాటులో పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ కొణతాల జగన్నాధ రావు నాయుడు సహకారం మరువరాని దన్నారు. అడగ్గానే తన స్థలాన్ని షాపింగ్ మాల్‌కు లీజుకిచ్చి తమకు కావల్సిన విధంగా బిల్డింగ్ నిర్మాణం జరిపి సకాలంలో తమకు అందజేసిన జగన్‌కు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. సౌత్ నుండి 1 గ్రాము గోల్డ్ వరకూ ఇక్కడ దొరకని వస్తువు ఉండదన్నారు.అదే మా షాపింగ్ మాల్ ప్రత్యేకత అన్నారు. పట్టు, ఫ్యాన్సీ, మెన్స్ వేర్, కిడ్స్ వేర్, రెడీమేడ్, సూటింగ్, షర్టింగ్స్ తమ ప్రత్యేకత అన్నారు. తుని, నర్సీపట్నం ప్రాంతాల్లో ప్రజల అభిమానాన్ని దోచుకున్న సౌత్ సెంట్రల్ షాపింగ్ మాల్ నూతనంగా ఈ నెల 11న అనకాపల్లిలో ప్రారంభం అవుతుందన్నారు. పట్టణ ప్రజలు మా వ్యాపారానికి తోడ్పాటు అందించి, సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. అనంతరం బిల్డింగ్ యజమాని కొణతాల జగన్నాధ రావు నాయుడు మాట్లాడుతూ ఈ షాపింగ్ మాల్‌ను తన బిల్డింగ్‌లో ఏర్పాటు చేయటం ద్వారా 300 మందికి ఉపాధి అవకాశాలు లభించా యన్నారు. ఇది తనకు ఎంతో ఆనందాన్ని కల్గించిందన్నారు.పట్టణ ప్రజానీకం సౌత్ సెంట్రల్ షాపింగ్ మాల్‌కు విచ్చేసి లేటెస్ట్ డిజైన్స్, లేటెస్ట్ కల్చర్స్ వీక్షించి నూతన వ్యాపారానికి చేయూత నందించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మామిడి రాజా, దొడ్డి వెంకట సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# రష్యాపై నిషేధం.. 2020 ఒలింపిక్స్ నుంచి ఔట్



లాసాన్ (రష్యా) : రష్యాపై వాడా కొరడా ఝుళిపించింది. డోపింగ్ ఆరోపణలతో ఆదేశంపై నాలుగేళ్లపాటు ఎలాంటి అంతర్జాతీయ టోర్నీలలో పాల్గొనకుండా నిషేధం విధించింది. అయితే కొంతమంది అథ్లెట్లు మాత్రం న్యూట్రల్ ఫ్లాగ్ కింద పోటీపడే అవకాశముంది.

### అప్పీల్‌కు 21 రోజుల గడువు

డోపింగ్ ఉందంతంపై రష్యాపై ప్రపంచ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (వాడా) సోమవారం కన్నెర్ర చేసింది. రష్యాను నాలుగేళ్లపాటు నిషేధించింది. దీంతో వచ్చే ఏడాది జరిగే ప్రతిష్టాత్మక ఒలింపిక్స్‌తోపాటు 2022 బీజింగ్ వింటర్ ఒలింపిక్స్‌లో కూడా రష్యా పాల్గొనే అవకాశం లేదు. యాంటీ డోపింగ్ లెబోరేటరీ నుంచి డేటా సేకరణలో అవకతవకలకు పాల్పడినట్లు రష్యాపై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై విచారించిన వాడా సోమవారం నిషేధం విధించింది.

లాసాన్‌లో సోమవారం సమావేశమైన వాడా ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశమై దీనిపై విచారించింది. ఈక్రమంలో వచ్చే నాలుగేళ్లపాటు అన్ని అంతర్జాతీయ టోర్నీల్లో పాల్గొనకుండా రష్యాను నిషేధించారు. సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయానికి అన్నివైపుల నుంచి ఏకగ్రీవ మద్దతు లభించిందని తెలిపారు. అయితే రష్యాపై తీసుకున్న ఈ నిర్ణయం సరిపోదని, ఇంతకంటే పెద్ద శిక్ష విధించాలని వాడా వైస్ ప్రెసిడెంట్ లిండా హెల్లలాండ్ తెలిపారు.

మరోవైపు నిషేధంపై అప్పీలు చేసుకునేందుకు రష్యాకు వాడా 21 రోజుల గడువునిచ్చింది. అనంతరం దీనిపై కోర్టు ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ (కాస్) విచారించనుంది.

మరోవైపు రష్యా నిషేధానికి గురికావడం 2015 నుంచి పరిపాటిగా మారింది. గతేడాది ప్యాంగ్చాంగ్‌లో జరిగిన వింటర్ ఒలింపిక్స్‌లో 168 మంది రష్యా అథ్లెట్లు తటస్థ జెండాపై బరిలోకి దిగారు. మరోవైపు నిషేధం ఉన్నప్పటికీ సొంతగడ్డపై జరిగే 2020 యూరో టోర్నీలో రష్యా పాల్గొననుంది. ఇక నిషేధంతో అథ్లెట్లు న్యూట్రల్ ఫ్లాగ్‌తో పాల్గొనే అవకాశముంది. టోక్యో ఒలింపిక్స్‌తోపాటు ఖతార్ ఫుట్‌బాల్ వరల్డ్‌కప్‌లో రష్యాకు చుక్కెదురు కానుంది.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com